



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 సంచిక : 85 ది.6-6-2024 విజయవాడ గురువారం పేజీలు : 8 వెల : రూ.3/-


## 17వ లోక్ సభను రద్దు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ జారీ



**న్యూఢిల్లీ,జూన్ 5 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన నేపథ్యంలో, కేంద్రంలో మూడో పర్యాయం నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడనుంది. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు వీలు కల్పించేలా లోక్ సభను రద్దు చేయాలన్న కేంద్ర క్యాబినెట్ సిఫారసును తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 85 (2) (బి) ప్రకారం తనకు ఉన్న విశేష అధికారాలను ఉపయోగించి 17వ లోక్ సభను రద్దు చేస్తున్నట్టు నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రధాని పదవికి నరేంద్ర మోదీ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# మోదీ పేరు ఏకగ్రీవం..

## రాష్ట్రపతిని కలుసుకోనున్న ఎన్డీయే నేతలు





**న్యూఢిల్లీ,జూన్ 5 (వార్తాప్రభ) :** కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు.

**రాష్ట్రపతిని కలుసుకోనున్న ఎన్డీయే ప్రతినిధుల బృందం..** కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయనుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం.

**17వ లోక్‌సభ రద్దు..** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు..

# జగన్ చరిత్ర ఒక కేస్ స్టడీ

- ఎన్నికల్లో ఓడించడం వేరు
- ఇక నువ్వు వద్దే వద్దు అని ఓటేయడం వేరు: చంద్రబాబు
- టీడీపీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిందన్న చంద్రబాబు
- ఈ ఎన్నికలతో అన్ని వర్గాల వారికి విముక్తి కలిగింది
- ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి అనే లక్ష్యంగా కూటమిగా ఏర్పడ్డాం



**అమరావతి,జూన్ 5 (వార్తాప్రభ) :** టీడీపీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ముందుగా మీడియాకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ తర్వాత ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని ఛలోక్తి విసిరారు. ఈ ఐదేళ్ల పాటు బాధలు పడిన వారందరికీ ఈ ఎన్నికలతో విముక్తి కలిగిందని అన్నారు. ఇక తాము ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు. ముందు మీడియాకి, ఆ తర్వాత రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు, శిరసు వంచి నమస్కరిస్తున్నా. నా సుదీర్ఘ రాజకీయ యాత్రలో ఈ ఐదేళ్లు ఉన్న ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఒక రంగం అని కాదు, ఒక వ్యవస్థ అని కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలు, అన్ని రంగాలను ఎలా నిర్వీర్యం చేశారో చూశాం. మా లక్ష్యం ఒక్కటే. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి. అందుకోసం ఎన్ని త్యాగాలైనా చేసి మళ్లీ భావితరాల భవిష్యత్ కోసం ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. నేను చాలా ఎన్నికలు చూశాను. ఇవి పదో ఎన్నికలు. రాజకీయాల్లో ఒడిదుడుకులు ఉండడం సాధారణమైన విషయం. కానీ దేశం శాశ్వతం, ప్రజాస్వామ్యం శాశ్వతం, రాజకీయ పార్టీలు శాశ్వతం... అధికారం అశాశ్వతం. రాజకీయ పార్టీలు కూడా సక్రమంగా ఉంటే మళ్లీ ప్రజలు ఆదరిస్తారు, లేకపోతే రాజకీయ పార్టీలు కనుమరుగైపోతాయి, వ్యక్తులు కూడా కనుమరుగవుతారు. కానీ ఇంతటి చారిత్రక ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు. నా జీవితంలో చాలా ఎన్నికలు చూశాను... వాటిలో వేవ్ కనిపించేది, ఏదైనా పార్టీపై వ్యతిరేకత కనిపించేది. కానీ ఈ ఎన్నికలు చూస్తే కసి కనిపించింది. ఎక్కడో అమెరికాలో ఉన్న వ్యక్తులు కూడా ఐదు లక్షలు ఖర్చుపెట్టుకుని వచ్చారు... ఓటేయాలి, రాష్ట్రం నిలబడాలి, ప్రజలు గెలవాలి అనే ఆవేదనతో వచ్చారు. పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లిన వ్యక్తులు కూడా సొంత డబ్బులు పెట్టుకుని వచ్చి ఓటేశారు. భోజనం కూడా వెంట తెచ్చుకుని మరీ ఓటేశారు. వాళ్ల నిబద్ధతను ఏ విధంగా అభినందించాలో కూడా అర్థంకాని పరిస్థితి. అనేక ఎన్నికల్లో అనేక అనుభూతులు చూశాం కానీ తెలుగుదేశం పార్టీ చరిత్రలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నిక ఇది. ఒక హిస్టారికల్ ఎన్నిక. నాడు ఎన్టీఆర్ నాయకత్వంలో 1983లో టీడీపీ తిరుగులేని విజయం సాధించింది. అప్పుడు కొత్త పార్టీ అయినప్పటికీ 200 సీట్లు వచ్చాయి. 1994లో ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం వల్ల, ప్రజా వ్యతిరేకత వల్ల ఎన్నికలు వచ్చాయి. అప్పుడు విపక్ష హోదా కోసం రావాల్సిన సీట్లు కూడా రాలేదు. అవన్నీ మరిపించేలా ఊహించని విధంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఏపీలో ఇప్పుడు ఇలాంటి ఫలితాలు ఎందుకు వచ్చాయో ప్రత్యేకించి నేను కారణాలు చెప్పక్కర్లేదు. అనుభవించిన ప్రజలకు తెలుసు. ఎప్పుడైనా సరే ప్రజాస్వామ్యంలో మాట్లాడడం అనేది ఒక ప్రాథమిక హక్కు. ఆ మాట్లాడే హక్కునే కోల్పోవాల్సి వచ్చింది. అదే కాదు.. బ్రతికే స్వేచ్ఛ, ఆస్తులను కలిగివుండే స్వేచ్ఛ, ఇవన్నీ కోల్పోయే పరిస్థితులు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో మా మూడు పార్టీలు ఏ విధంగా కలిశాయో మా కంటే మీడియాకే ఎక్కువ తెలుసు. అప్పుడూ, ఇప్పుడూ మా ఆలోచన ఒక్కటే. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి. అంతవరకు సాధించగలిగాం. ఈ ఎన్నికల్లో కూటమికి 55.38 శాతం ఓట్లు పడ్డాయి. ఇందులో టీడీపీకి 45.06 శాతం ఓట్లు వచ్చాయి. అదే సమయంలో, వైసీపీకి 39.37 శాతం ఓట్లు పడ్డాయి. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో చార్మినార్ నియోజకవర్గంలో 90 వేల దాకా అత్యధిక మెజారిటీ వచ్చేది. ఆ తర్వాత రెండో స్థానం కోసం కుప్పం, సిద్ధిపేట పోటీ పడేవి. అప్పుడు కూడా 70 వేలు, 80 వేల వద్ద ఆగిపోయేవాళ్లం. ఈ ఎన్నికల్లో 95 వేల మెజారిటీ (గాజువాక) వచ్చింది. రెండో స్థానంలో 94 వేల మెజారిటీ (భీమిలి), మంగళగిరిలో 91 వేల మెజారిటీ వచ్చింది. ఈ ట్రెండ్ ను ఏ విధంగా అభివర్ణించాలో నాకు అర్థం కావడంలేదు. ప్రజలు ఇచ్చిన తీర్పు చూస్తే అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనం, నేనేమైనా చేస్తాను అనే ధోరణిని ప్రజలు క్షమించే పరిస్థితిలో లేరు... అదే ఈ రోజు నిరూపించారు. ఈ గుణపాఠం పాలకులకే కాదు. అవినీతి, అహంకారంతో ముందుకుపోయే ఎలాంటి విధ్వంసకారులకైనా ఇదే జరుగుతుంది అని ప్రజలు చాటి చెప్పారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఈ ఐదేళ్లు మా కార్యకర్తలు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. చాలామంది నిద్రలేని రాత్రులు గడిపారు. కంటినిండా నిద్రపోలేని పరిస్థితులు ఎదుర్కొన్నారు. ఈ ఐదేళ్లు మీడియా పడిన ఇబ్బందులు కూడా అన్నీఇన్నీ కావు. మీడియా వాళ్లు కోర్టుల చుట్టూ తిరిగిన వైనం, మీడియా ప్రతినిధులను సీబీసీఐడీ ఆఫీసులో పెట్టి వేధించిన విధానం, అవన్నీ తలుచుకుంటే ప్రజాస్వామ్యమే సిగ్గుతో తలదించుకోవాలి. జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ విశాఖ వెళితే నగర బహిష్కరణ చేసే పరిస్థితులు చూశాం. కారణం చెప్పకుండానే నన్ను అరెస్ట్ చేశారు. ఇలాంటివన్నీ చూసిన తర్వాత ఐక్యంగా ముందుకు కదిలాం. మేం పాలకులమే

## ఈనెల 7న మళ్లీ ఢిల్లీకి చంద్రబాబు, పవన్



**ఢిల్లీ,జూన్ 5 (వార్తాప్రభ) :** ఢిల్లీలో ఎన్డీఏ పక్ష నేతలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసంలో నేడు (బుధవారం) సమావేశం అయిన విషయం తెలిసిందే. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీకి భాగస్వామ్య పక్షాలు తమ మద్దతును ఇచ్చాయి. అయితే ఈనెల 7న మరోసారి ఎన్డీఏ సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. మళ్లీ 7వ తేదీన ఢిల్లీకి తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. 7న బీజేపీ పార్లమెంటరీ సమావేశం తర్వాత ఎన్డీఏ భేటీ జరుగనున్నది. ఎన్డీఏ భేటీకి కూటమిలో ఎంపీలు అంతా హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజే రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని నేతలు కోరనున్నారు. ఈనెల 9వ తేదీన ప్రధాని ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగే అవకాశం ఉంది. 12న చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్

- జూన్ 16 వరకు ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి
- ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఓటమి పాలైన వైసీపీ
- దాంతో ముందుగానే శాసనసభను రద్దు చేసిన గవర్నర్




**విజయవాడ, జూన్ 5 (వార్తాప్రభ) :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమిపాలవగా, టీడీపీ కూటమి ఘనవిజయం సాధించింది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు వేగంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి పదవికి జగన్ నిన్ననే రాజీనామా చేయగా, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా నేడు ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు. వాస్తవానికి ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి జూన్ 16 వరకు ఉన్నప్పటికీ, ఎన్నికల ఫలితాలు రావడం, వైసీపీ ఓటమిపాలవడంతో అసెంబ్లీని రద్దు చేయకతప్పలేదు. ఆర్టికల్ 174 అనుసరించి, రాష్ట్ర క్యాబినెట్ సిఫారసుతో గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఓట్ల లెక్కింపును శాంతియుతంగా పూర్తి చేసినందుకు అభినందనలు

- ఎన్నికల పక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు
- రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి ,జూన్ 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని శాంతియుతంగా పూర్తి చేసినందుకు, మొత్తం ప్రక్రియను అత్యంత ప్రొఫెషనల్ పద్ధతిలో నిర్వహించినందుకు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు, ఎన్నికల సిబ్బందికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అభినందనలు తెలిపారు. ఇటు వంటి ప్రతిభావంతులైన అధికారుల బృందానికి నాయకత్వం వహిస్తున్నందుకు నాకు ఎంతో గర్వపడుతున్నానన్నారు. ప్రజాస్వామ్య పండుగను రాష్ట్రంలో ఎంతో విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అనుసరించిన మంచి పద్ధతులను భవిష్యత్తు తరాలవారికి ఎంతో ఆదర్శంగా మరియు మార్గదర్శకంగా ఉండే విధంగా ఒక కరదీపికను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా అనుసరించిన వినూతన్న పద్ధతులను భారత ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లేందుకు నివేధికలను తమ కార్యాలయానికి మూడు రోజుల్లో పంపాలని ఆయన కోరారు. అన్ని జిల్లాల నుండి వచ్చే నివేధికల ఆధారంగా ఒక సమగ్రమైన నివేదికను రూపొందించి భారత ఎన్నికల సంఘానికి నివేదిస్తామన్నారు.

**ఎన్నికల పక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు..** ఐదేళకు ఒకసారి నిర్వహించే ప్రజాస్వామ్య పండుగను రాష్ట్రంలో ఎంతో విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ధన్యవాదాలు తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటు వంటి విమర్శ లకు ఆస్కారం లేకుండా రూపొందించబడిన శుద్ధ మైన ఓట్ల జాబితా మొత్తం ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు నాందిపలికిందన్నారు. శద్ధమైన ఓట్ల జాబితా రూపొందించేందుకు కృషిచేసిన అధికారులకు, సిబ్బందికి, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా భారత ఎన్నికల సంఘం 2024 మార్చి 16 వ తేదీన ఎన్నికల షెడ్యూలు ప్రకటించినప్పటి నుండి జూన్ 4 న ఓట్ల లెక్కిపు ప్రక్రియ పూర్తి చేసేంత వరకూ రాష్ట్ర స్థాయి నుండి జిల్లా, మండల స్థాయి వరకూ ఉన్న ఎన్నికల యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించడం జరిగిందని అభినందించారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం అవిరళ కృషిచేసిందని అభినందించారు. అదే విధంగా కొన్ని చోట్ల చెదురుమదురు సంఘటనలు మినహా మొత్తం ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## వార్తాప్రభ - పంచాంగం

**గురువారము 6-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

వైశాఖ మాసం

కృష్ణ పక్షము, వసంతఋుతువు

**గురువారము, జూన్ 6, 2024**

**రాహుకాలం** - 13:54 నుండి 15:32 వరకు

**యమగండం** - 05:41 నుండి 07:20 వరకు

**అమృత ఘడియలు** - 17:12 నుండి 18:44 వరకు

**దుర్ముహుర్తం** - 09:52 నుండి 10:44 వరకు

**తిథి** - అమావాస్య 18:08 వరకు

**నక్షత్రం** - రోహిణి 20:16 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు లక్ష్మీనారాయణ యోగం, బుధాదిత్య యోగం, శుక్రాదిత్య యోగం వల్ల కొన్ని రాశుల వారికి విశేష ప్రయోజనాలు కలగనున్నాయి. ఈ జాబితాలో మీ రాశి ఉందేమో చూడండి...

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా విషయాల్లో ఫలప్రదంగా ఉంటుంది. కుటుంబ సభ్యుల పదవీ విరమణ కారణంగా, కుటుంబంలో ఒక చిన్న పార్టీ నిర్వహించబడొచ్చు. బ్యాంకింగ్ రంగంలో పనిచేసే వ్యక్తులు పొదుపు పథకాలపై పూర్తిగా దృష్టి సారిస్తారు.

**మిథున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ఉత్తేజకరంగా ఉంటుంది. మీ నిర్ణయాత్మక సామర్థ్యంతో పూర్తి ప్రయోజనం పొందుతారు. మీరు బయటి వ్యక్తి నుండి సలహా తీసుకోకండి. ఎందుకంటే వారు మీకు తప్పుడు సలహా ఇవ్వొచ్చు. పూర్తి చేయాల్సిన ముఖ్యమైన పనుల జాబితాను ఉంచండి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యే అవకాశం ఉంది. విదేశాల నుండి దిగుమతి-ఎగుమతి వ్యాపారం చేసే వ్యక్తులు ఈరోజు కొన్ని శుభవార్తలను వినొచ్చు. మీరు ఏదైనా పని కోసం దాని విధానాలు, నియమాలపై పూర్తి శ్రద్ధ వహించాలి.

**సింహ రాశి వారి ఫలితాలు**

ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు పెద్ద విజయాలు లభించే అవకాశం ఉంది. మీకు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది. అయితే పెద్ద లాభాల కోసం చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సామాజిక రంగాల్లో పనిచేసే వారికి ఈరోజు మంచిగా ఉంటుంది. సంపద పెరగడం వల్ల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. అందరినీ వెంట తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తారు. పూర్వీకుల విషయాలలో స్వతంత్రతను కాపాడుకోండి, లేకుంటే ఇబ్బందులు తలెత్తవచ్చు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అదృష్ట పరంగా చాలా మంచిగా ఉంటుంది. మీరు ప్రతి రంగంలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంటుంది. వ్యాపారం చేసే వ్యక్తులు కూడా కొన్ని పాత పథకాల నుండి మంచి ప్రయోజనాలను పొందుతున్నట్లు కనిపిస్తోంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తెలివిగా నిర్ణయాలు తీసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ రిస్క్ తీసుకోకండి. లేకుంటే సమస్యలు తలెత్తొచ్చు. మీ కుటుంబసభ్యుల నుండి పూర్తి మద్దతు పొందుతారు. మీరు ఆరోగ్య విషయాలలో అజాగ్రత్తగా ఉండకూడదు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వైవాహిక జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీరు ఏ పనిలోనైనా సంకోచించకుండా ముందుకు సాగాలి. లేకుంటే మీరు తరువాత సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ స్నేహితులు ప్రతి పనిలో మీకు పూర్తి మద్దతు ఇస్తారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అనేక రంగాల్లో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉద్యోగులు కార్యాలయంలో మీ బాధ్యతలను చక్కగా నిర్వర్తించాల్సి ఉంటుంది. మీ కొత్త ప్రయత్నాలు కొన్ని ఈరోజు ఫలిస్తాయి. ఉద్యోగస్తులకు ఈరోజు మంచిగా ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలొస్తాయి. పని చేసే వ్యక్తులు తక్షణమే చేరగలిగే ఇతర అవకాశాన్ని పొందొచ్చు. స్నేహితులతో కలిసి కొన్ని పనులు చేస్తే ఉత్సాహం పెరుగుతుంది. ఈరోజు మీరు కొందరు ప్రియమైన వారిని కలుస్తారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరంగా మంచిగా ఉంటుంది. కుటుంబంలోని సీనియర్ సభ్యులను ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టకండి. పని ప్రదేశంలో ఎవరితోనూ తప్పుగా మాట్లాడకండి. మీకు ఏదైనా విషయంలో సలహా కావాలంటే అనుభవజ్ఞుల సలహా తీసుకోవడం మంచిది.

# జగన్ పై వ్యతిరేకత, బాబుపై నమ్మకమే ఈ ఫలితాలు

**● కూటమి విజయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు ● తెలుగుదేశం పార్టీ రూరల్ కో- ఆర్డినేటర్ పిల్లి**



**కాకినాడ రూరల్,జూన్ 5 (వార్తాప్రభ) :** ఒక దుర్మార్గుడైన జగన్ ను గద్దె దించటానికి ప్రజలందరూ తమ ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించారని స్వాతంత్రం వచ్చిన తరవాత ఈ స్థాయి ఫలితాలు గతంలో ఎప్పుడూ చూడలేదని ప్రజల్ని ఇబ్బందులు పెడితే వారు ఇచ్చే తీర్పు ఎలా ఉంటుందో మొన్నటి ఫలితాలు బట్టబయలు చేశాయని, తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి చెప్పారు. ఎన్నికల ఫలితాలు పై బుధవారం ఆయన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మితో, పార్టీ క్యాడర్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రూరల్ నియోజక వర్గంలో సీటు పొత్తులో భాగంగా జనసేనకు రావటం వలన పార్టీ శ్రేణులలో కొద్దిగా అసహనం ఉన్నా అందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి కూటమి అభ్యర్థి పంతం నానాజీ గెలుపు కృషి చేశామన్నారు. 2019 అధికారం దూరం అయిన నాటినుండి ఈ ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు అన్ని పార్టీ కార్యక్రమాలు చేశామని,పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళమన్నారు. సైకిల్ గుర్తు లేకుండా ఎలా వెళ్ళాలి అని మదన పడ్డమని తరువాత ఒక ప్రణాళిక ప్రకారం ప్రజల్లోకి వెళ్ళి ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషి చేశామన్నారు. కార్యకర్తల్లో చిన్న చిన్న అభిప్రాయ బేధాలు ఉన్నా అవన్నీ సరి చేశామని,పొత్తులో భాగంగా రాష్టలో 31సీట్లు ఇస్తే కాకినాడ రూరల్లో చేసినట్టు మరెక్కడా చేసి ఉండరు సీనియర్ నాయకుడు నుండి కార్యకర్త వరకు అందరూ కష్టపడ్డామని ,కొంత మంది వక్రీకరిక్రించినా మేము నిబద్ధతతో పని చేశామన్నారు.మేము పార్టీ మారిపోతున్నమని అనేక వార్తలు రాసినా మేము చలించలేదని ఉమ్మడి సమిష్టి కృషితో 72 వేలు పైచిలుకు మెజార్టీ వచ్చిందన్నారు.ప్రజలుతో మేము ఉన్నాం కాబట్టి ప్రజలు ఈ తీర్పు ఇచ్చారనీ,అత్యధిక మెజార్టీ వచ్చేలా కష్టపడ్డ కార్యకర్తలు మనో భావాలు దెబ్బ తినకుండా రానున్న రోజుల్లో పార్టీ చూస్తోందన్నారు. ఈ గెలుపు ప్రజలదని ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చిన ప్రజల వద్దకు త్వరలోనే వెళ్ళి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.కాకినాడ రూరల్ నియోజక వర్గంలో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. ఎంఎల్ఏ నానాజీ సంయుక్తంగా వెళ్ళి ప్రజల అవసరాలు తీర్చటానికి కృషి చేస్తామన్నారు.కూటమిలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మళ్ళీ అధికారంలోకి ఉందని కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు చంద్రబాబు నడిపిస్తారని అన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబులు ప్రజలకు మేలు చేసేలా పరిపాలన చేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాయన రాంప్రసాద్, కాళ్ళ శ్రీను, మిరపల ప్రకాష్,యాళ్ల రాజా, పడమటి వీరబాబు, చల్మాజీ, కేశబోయిన ఏడుకొండలు,చిల్లపల్లి గణపతి, చాత్రాతి సాయిబాబా, పిల్లి విజయ్ గోపాల్, పాలిక ఉషారాణి, బొజ్జా భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, గుత్తుల లక్ష్మీ, పిల్లి రామకృష్ణ,వాసంశెట్టి అంజిబాబు, పంపన బుజ్జి, మాతా లక్ష్మణ్, గుబ్బల సత్తిబాబు, కుమిరిశెట్టి నరసింగరావు,వీరగని వెంకటేశ్వరరావు,దుర్గాప్రసాద్, ఎలగా అవరాజు, కాకరపల్లి శ్యామ్,కోడి సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి




**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని లేని పక్షంలో రానున్న కాలంలో మానవ, జీవరాశులు మరింత ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పర్యావరణ వేత్తలు తమ అభిప్రాయంలను వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడ ప్రాంతంలోని కోరంగిలో ఉన్న మడ అడవిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ భరణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ శాఖ, అటవీ శాఖలు ఎంతో కృషి చేస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి పర్యావరణంను ఆస్వాదించి ఏ విధంగా రక్షించుకోవాలో తెలుసుకోవాలని భరణి సూచించారు. పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ నదులు వెళ్లి సముద్రంలో కలిసిన చోటనే మడ చెట్టు జీవిస్తుందని అందువల్ల మడ అడవులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఎక్కువగా కార్బన్ తీసుకొని ఆక్సిజన్ విడుదల చేసి ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాలని చెట్టు, నీరు నిరంతరం కాపాడుకోవాలని బొలిశెట్టి కోరారు. ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేషనల్ ఎన్విరాన్మెంట్ డైరెక్టర్ చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడలో కోన ప్రాంత ఏరియాలో పచ్చదనం చాలా తక్కువ ఉందని దానిపై దృష్టి పెట్టి అక్కడ పర్యావరణకు పాటు పడాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర, ఎస్డిఎఫ్ఓ టి అనూష, ఎఫ్ఆర్ఓ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, పెసింగి ఆదినారాయణ, పిల్లారిశెట్టి రాజేశ్వరి, దుగ్గన బాబ్జి, డాక్టర్ కిరణ్, ఆకుల శ్రీనివాస్, ఆట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తునిలో యనమల దివ్య ఘన విజయం





**తుని,జూన్ 5 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కుమార్తె యనమల దివ్య మంత్రి దాడిశెట్టి రాజాపై 15,861ఓట్లు ఆధిక్యతతో ఘనవిజయం సాధించారు. గత మూడు పర్యాయాలుగా తుని నియోజక వర్గంలో యనమలకు అందని ద్రాక్షాగానే మిగిలింది.టిడిపి ఆవిర్భావం నుంచి ఆపార్టీకి కంచుకోటగా ఉన్న తుని నియోజకవర్గంలో యనమల రామకృష్ణుడుదే ఆధిపత్యం. అయితే ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రాజా అశోక్ బాబుపై ఆయన ఓటమి చెందారు. అనంతరం జరిగిన రెండు పర్యాయాలు ఆయన సోదరుడు యనమల కృష్ణుడిని పోటీలో నిలిపారు. అయినా ఫలితం లేకుండా పోయింది. వరుసగా ఓటమిని మూటగట్టుకుంటున్న యనమల రామకృష్ణుడు ఈఎన్నికల్లో తన సోదరుడిని పక్కన పెట్టి తన పెద్ద కుమార్తె దివ్యను రాజకీయ రంగం ప్రవేశం చేయించారు.అయితే ఈ ఎన్నికల్లో మంత్రి దాడి శెట్టి రాజాపై విజయం సాధించారు.

# పుస్తకపఠనమే విజ్ఞాన సోపానం..



**హనుమాన్ జంక్షన్,జూన్ 5 (వార్తాప్రభ) :** మానసిక వికాసానికి, పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొం దించేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని గ్రంథాలయాధికారి పి. స్వర్ణలతాదేవి అన్నారు. వీరవల్లి గ్రంథాలయంలో వేసవి విజ్ఞానశిబిరం నిర్వహణలో భాగంగా బుధవారం విద్యార్థులకు పుస్తక పఠనం, చెస్, క్యారమ్స్ లాంటి ఆటల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజాత్మకత పెంపొందించేందుకు, విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాల్లోని పుస్తకపఠనం దోహదపడుతుందని సూచించారు. గ్రంథాలయాలను విద్యార్థులతో పాటు పోటీ పరీక్షలకు వెళ్లేవారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, బహుమతి ప్రధానం జరుగుతుందని స్వర్ణలతాదేవి తెలిపారు.

# శ్రీవాగ్దేవి పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**అమలాపురం,జూన్ 5 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్లాస్టిక్ నివారణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో "ప్లాస్టిక్ వాడకం-అనర్థాలు" అనే అంశం పై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాల్ డా.శ్రిష్టి శ్రీరామచంద్రమూర్తి , ప్రధానోపాధ్యాయుడు పిచ్చిక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతౌల్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, వాటిస్థానే బయోడిగ్రేడబుల్ వస్తువుల వాడకం అనివార్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అనునిత్యం ప్లాస్టిక్ సంచుల వాడకం ద్వారా కొన్ని వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు నదుల్లో, సముద్రాల్లో, భూమిపై, భూమి పొరల్లో పేరుకుపోయి కొన్ని వందల సంవత్సరాల వరకూ అది విచ్ఛిన్నం కాకుండా ఉండడం వల్ల తీవ్రమైన కాలుష్యానికి, భూతాపం పెరగడానికి, భూగర్భజలాల క్షీణతకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ బయటికి వెళ్ళే ప్రతిసారి చేతిసంచి వాడకాన్ని విధిగా భావించి ప్లాస్టిక్ లేని సమాజాన్ని నిర్మించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ సే నో టు ప్లాస్టిక్ అనే నినాదాన్ని మన విధానంగా మలచుకోవాలని అన్నారు. తదుపరి అందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేదిశగా తప్పక తమ వంతు కృషిచేస్తామని పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# కొండబాబుకు శుభాకాంక్షలు తెలిపినడా.మల్లాడి రాజేంద్రప్రసాద్



**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగా కాకినాడ సిటీ నుండి పోటీ చేసి కాకినాడ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ తో విజయం సాధించిన వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) కు శుభాకాంక్షలు తెలియ చేసినట్లు కాకినాడ పార్లమెంట్ ఎలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ మల్లాడి రాజేంద్రప్రసాద్ తెలిపారు. . ఈ సందర్భంగా మల్లాడి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో వైసీపీ ప్రభుత్వానికి స్వస్తి పలికి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం , రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం , అభివృద్ధి కోసం ప్రతి ఒక్క ఓటరు కూడా విజ్ఞతతో ఎన్ డి ఏ బలపరచిన అభ్యర్థులను అసెంబ్లీ , పార్లమెంట్ సభ్యులుగా ఎన్నుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడం చరిత్రలో మిగిలిపోయే గొప్ప అధ్యాయమని, గత ఐదేళ్ళుగా రాష్ట్రంలో అరాచక,అవినీతిని కొనసాగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడమే కాకుండా కనీసం ప్రతిపక్ష హోదాకు కూడా మీరు అర్హులు కారు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసిన రాష్ట్ర ప్రజలు యావన్మందికి కూడా శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు మల్లాడి తెలిపారు. ప్రశాంతత కు మారు పేరు అయిన కాకినాడ సిటీ బ్రాండ్ ను పాడు చేసి ఎన్నడూ లేని విధంగా గంజాయి మాఫియా , ఇసుక మాఫియా,బియ్యం మాఫియా, రౌడీయిజం , గూండాయిజం నిలయంగా తయారు చేసిన ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని , ఆయన పార్టీకి ప్రజలు చావు దెబ్బ కొట్టారన్నారు . ఇకనైనా వాళ్ళు బుద్ధి తెచ్చుకోవాలి గాని, జగన్మోహన్ రెడ్డి ఇంకా బీరాలు పలుకుతూ ఎంతో అభివృద్ధి చేశాను , సంక్షేమ కార్యక్రమాలు చేసాను, ఎందుకు ఓట్లు వేయలేదు తెలియడం లేదు అని అతను మాట్లాడడం తనకు తానే మోసం చేసుకోవడం అవుతుందన్నారు.ఇంత క్లియర్ గా ప్రజలు తీర్పు ఇచ్చిన తరువాత , ప్రజలు తరుపున ప్రతిపక్షంగా ఉండి మాట్లాడే అవకాశం కూడా మీకు లేదు అని వారు నిర్ణయించిన తరువాత దానిని యావత్తు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రహించి , ఇక నుంచైనా వారికి మంచి బుద్ధి ప్రసాదించాలని భగవంతుడు ని ప్రార్థించినట్లు డా.మల్లాడి రాజేంద్రప్రసాద్ తెలిపారు .ఈ కార్యక్రమంలో గండి సుబ్బరాజు , వీరేళ్ల ఏసు,రిగిన పెద్దరాజు , పాలెపు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# విజయ ఢంకా మోగించిన పంతం నానాజీ





**కాకినాడ రూరల్,జూన్ 5 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ రూరల్ నుండి తన సమీప ప్రత్యర్థి మాజీ మంత్రి కురసాల కన్నబాబుపై 71822 వేల పైచిలుకు భారీ ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు.దీంతో కాకినాడ రూరల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ స్వగృహంలో ఆయన సతీమణి అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామాలు పఠించారు.

# పుడమిని సంరక్షించేందుకు మొక్కలు నాటాలి




**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** పుడమిని సంరక్షించుకుని పెద్దఎత్తున మొక్కలను నాటి జీవవైవిధ్యం కాపాడలని కాకినాడ నగరపాలక సంస్థ అడిషినల్ కమీషనర్ నాగనరసింహ్మారావు పిలుపునిచ్చారు. కాకినాడ సూర్యకళామందిరంలో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ధరిత్రి రక్షత సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ధరిత్రి రక్షిత సమితి సభ్యుడు గోపరాజు కృష్ణమోహన్ స్వాగతం పలికారు. కార్యక్రమానికి ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. సందీప్ రెడ్డి అధ్యక్షత వహించగా కాకినాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ నాగ నరసింహరావు ముఖ్యఅతిధిగాను జె.ఎన్.టి.యు.కె.ప్రొఫెసర్ డా.ఆలపాటి శ్రీనివాస్, జి.పి.టి. లెక్చరర్ డా.సుబ్రహ్మణ్యం, మైండ్ ట్రీట్ సి.ఇ.ఒ. నాగేంద్ర కుమార్ పాల్గొనారు. వక్తలు మాట్లాడుతూ మైక్రోప్లాస్టిక్స్, సింగల్ యూస్ ప్లాస్టిక్స్ అత్యంత ప్రమాదకరం అని, అవి సముద్రాలలో కలవడం వలన జలచరాల ద్వారా మనలో కలుస్తున్నాయి అని కనుక ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి అని కోరారు. పర్యావరణ హిత సమాజం కొరకు చెట్లను విరివిగా నాటాలి అని, మార్పు అనేది ముందుగా మన ఇంటి నుంచే ప్రారంభం అవ్వాలి అని తెలియజేసారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే ముఖ్య ఉద్దేశ్యని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ.సందీప్ రెడ్డి ధరిత్రి రక్షిత సమితి ప్రెసిడెంట్ సీమకుర్తి సురేఖలు మీడియాకు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ధరిత్రి రక్షిత సమితి ట్రెజరర్ శీమకుర్తి మురళీ, సెక్రటరీ నరసింగరావు, వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఈశ్వరరావు, సభ్యులు బాబీ, సోహన్, జశ్వంత్, లిఖిత, ప్రత్యూష్,మణికుమార్, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, ఎన్.సి.సి, క్యాడెంట్లు, ఎన్.ఎస్.ఎస్, వాలంటీరులు,రిటైర్డ్ టీచర్ కరక రాజబాబు పాల్గొన్నారు.

# రేమల్లె గ్రామంలో టిడిపి మహిళల సంబరాలు



**హనుమాన్ జంక్షన్, జూన్ 5 (వార్తాప్రభ) :** కుటుంబబాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ అన్నిరం గాల్లో ధీటుగా నిలుస్తున్న ఆంధ్రప్రదేశ్ మహిళాశక్తి టీడీపీ కూటమి గెలుపులోకూడా కీలకపాత్ర పోషించి ప్రపంచానికే స్ఫూర్తిగా నిలచారని కలపాల విమలకుమారి అన్నారు. రేమల్లెలో టీడీపీ ఘన విజయాన్ని పురస్కరించుకుని మండల టీడీపీ నేత కలపాల జగన్మోహనరావు విగ్రహానికి బుధవారం నివాళులర్పించారు. మహిళాభ్యున్నతి ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని సిద్ధాంతాన్ని అమలు చేసే టీడీపీకి మహిళలు పట్టం కట్టడం ద్వారా రాజకీయాల్లో కూడా ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి శోభారాణి, ఆవిర్నేని సామ్రాజ్యం, హాసిని, లత, తదితరులు పాల్గొన్నారు.

# లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీని సన్మానించిన సహకార సంఘ ఉద్యోగస్తులు



**హనుమాన్ జంక్షన్,జూన్ 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ విజయదుందుభి మ్రోగించటంతో ఎక్కడికక్కడే విజయోత్సవాలు పార్టీ శ్రేణులు అభిమానులు నిర్వహిస్తున్నారు. బుదవారం గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం వీరవల్లి సొసైటీ అధ్యక్షులు గా పనిచేసిన గ్రామ తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ ని, సకార సంఘ ఉద్యోగస్తులు ఘనంగా సన్మానించారు. గన్నవరం నియోజకవర్గంలో గత 50 సంవత్సరాల చరిత్రలో యార్లగడ్డ వెంకట్రావ్ అత్యధిక మెజార్టీ సాధించి చరిత్ర సృష్టించారని సురేంద్ర మోహన్ బెనర్జీ అన్నారు. అలాగే చంద్ర బాబు నాయుడు రాష్ట్ర చరిత్రనే తిరగరాసి ప్రభంజనం సృష్టించారని ఇది సువర్ణ అధ్యాయంలో నిలిచి ఉంటుందని అన్నారు.




## ప్రతి జీవికి జీవనాధారం ప్రకృతి!!

- పర్యావరణం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత
- మొక్కలు నాటండి.. పొల్యూషన్ గ్లోబల్ వార్మింగ్ తగ్గించండి
- చింతల శ్రీనివాస్, సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్

**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతి జీవికి జీవనాధారం ప్రకృతి అని తెలిపారు సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్. ఈ మేరకు బుధవారం జిఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు మొక్కలను పంపిణీ చేశారు జీఎం. అనంతరం జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.... పర్యావరణం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటండి.. పొల్యూషన్ గ్లోబల్ వార్మింగ్ తగ్గించండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు..




**జవహర్ నగర్,జూన్,05:(వార్తా ప్రభ)**ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ జవహర్ నగర్ చెన్నపురం చౌరస్తాలో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఒకరికి ఒకరు స్వీట్స్ తినిపించుకుంటూ అభినందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున, ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు హేమంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం రేపన్ లక్ష్మణ్, మరియు జవహర్ నగర్ సీనియర్ నాయకులు చిన్నపురం యాదయ్య, జోజయ్య చౌదరి, భాస్కర్ గౌడ్, ప్రసాద్, మల్లేష్, ఎన్టీఆర్ అభిమానులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ ప్రభంజనం సృష్టించింది

- ముమ్మారెడ్డి ప్రేమ కుమార్.



**కూకట్ పల్లి, జూన్ 5 (వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కు కూకట్ పల్లి నియోజక వర్గం జనసేన నాయకులు,వీర మహిళలు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపొంది ప్రభంజనం సృష్టించిందని అన్నారు. ఫలితాల్లో వందశాతం స్ట్రైక్ రేట్ సాధించాలన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యం నెరవేరిందని అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీతో కలిసి జనసేన కూటమి బరిలోకి దిగిందని, పొత్తులో భాగంగా జనసేన 21మంది ఎమ్మెల్యేలు,2 పార్లమెంటు స్థానాలకు పోటీచేసి విజయం సాధించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఘన విజయం అందుకున్న పవన్ కళ్యాణ్ విజయోత్సవం సంధర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటేస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు.

## రాందేవ్ ఆసుపత్రికి ఎక్సలెంట్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్ఫార్మెన్స్ అవార్డు...



**కూకట్ పల్లి ,జూన్ 5 (వార్తాప్రభ):**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లిలోని రాందేవ్ ఆసుపత్రికి ఎక్సలెంట్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్ఫార్మెన్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు (పర్యావరణ పవన్) వారు రాందేవ్ ఆస్పత్రి నిర్వహకులకు అందచేశారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాందేవ్ ఆసుపత్రికి బెస్ట్ హాస్పిటల్ అవార్డు చేసిన విషయం తెలిసింది. కాగా ఈ అవార్డును ఆసుపత్రి ఆయాలు వార్డ్ బాయ్ లకు అంకితం చేస్తున్నట్లు ఆస్పత్రికి నిర్వాహకులు విక్రమ్ దేవ్,మీరా రావు, ప్రశాంత్ రెడ్డి అపర్ణ రాహుల్ తెలియజేశారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాందేవ్ ఆసుపత్రికి అవార్డు రావడం పట్ల సీఈవో డాక్టర్ యోబు ఆనందం వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థికి అండగా నిలిచిన ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్



**కుత్బుల్లాపూర్ జూన్ 5 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివసిస్తున్న లక్ష్మణ్ నాయక్ కంప్యూటర్ అప్లికేషన్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు అయితే ఈమధ్య తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తనకు కాలేజీ ఫీజు కట్టడం చాలా ఇబ్బందిగా ఉందని ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దానికి సానుకూలంగా స్పందించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి తనకు తోచిన ఆర్థిక సహాయం తన తల్లిదండ్రులైనటువంటి సొంటిరెడ్డి రమణారెడ్డి, వారి తల్లి సొంటిరెడ్డి సుశీల చేతుల మీదుగా ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ దండే రాజు, పవన్, లాల్ బాబు, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రఘునందన్ రావు కు శుభాకాంక్షలు తెలియజేసిన భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 5 (వార్తాప్రభ) :** మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మాధవనేని రఘునందన్ రావు ని బుధవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి,నార్లకంటి పెంటయ్య,చక్రి,వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మానస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన తారాచంద్రారెడ్డి, భరత్ సింహారెడ్డి

**కుత్బుల్లాపూర్ జూన్ 5 (వార్తాప్రభ) :** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్ ఆయన సతీమణి ఈటెల జమున ని బుధవారం 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాధా రాణి (ఝాన్సీ), ప్రభాకర్ రెడ్డి , నర్సింహా రెడ్డి , రాజు ,నార్లకంటి పెంటయ్య,చక్రి ,అరవింద్ ,సతీష్ , ఎశ్వంత్ , వెంకు ,వెంకట్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మానస్,కృష్ణవేణి, సోనీ తదితరులు పాల్గొన్నారు.



## మానవునికి ప్రకృతే ప్రధమ గురువు

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ , చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణం పై అవగాహన కల్పించాలనే సంకల్పంతో కరపత్రాలను మరియు డోర్ స్టికర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించే సంస్కృతి మనది మానవునికి ప్రకృతియే ప్రథమ గురువు చరాచర సృష్టియే ప్రకృతి తల్లి,తండ్రి, గురువు దైవాలుగా పూజించే సంస్కృతి మనది వారి ఆగ్రహానికి గురి అయితే మనుగడకు భవిష్యత్తుకు ఆటంకాలు తెచ్చి పెట్టుకున్నట్టే అని అన్నారు. ముఖ్యంగా పారిశ్రామీకరణ వలన వ్యర్థ పదార్థాల విడుదల ప్లాస్టిక్ తయారీ అధికమౌతుంది ఇకనుండి అయిన ప్లాస్టిక్ వాడకాన్ని మనం తగ్గించినట్లయితే పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి సోషల్ వెల్ఫేర్ %డ% చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి,వార్డ్ మెంబర్ రాంబాబు,సీనియర్ నాయకులు లింగారెడ్డి,రమేష్, ప్రభాకర్ రెడ్డి,శివ బాలరాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కొండాకు మాజీ శాసనసభ్యులు బిక్షపతి అభినందన

**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ):**తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అఖండ మెజారిటీ తో ఘనవిజయం అందుకున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని వారి స్వగృహంలో శేరిలింగంపల్లి మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ కలసి అభినందనలు తెలిపారు



## ప్రధాని మోడీ అవినీతి రహిత ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించారు

- బీజేపీ నేత రవి కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ గా గెలవడం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు,బిజెపి సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ లో బాణాసంచా కలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు చేశారు.విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో పాలు పంచుకున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో అవినీతిని రహిత రక్షణాత్మక,అభివృద్ధి జాతీయవాధ నాయకత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని అన్ని అన్నారు,దేశం లో మరోసారి మోడీ హ్యాట్రిక్ సాధించి ప్రధాని అవుతున్నందున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.ఈ ఎన్నికలలో విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తలకు,నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం!!

- నలుగురు నిందితుల అరెస్ట్
- ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఎడ్ల బండిపై సుమారు రెండు క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను ఏడు బస్తాలలో తరలిస్తూ పోలీసులకు నలుగురు నిందితులు చిక్కారని వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. కోల సాయికిరణ్, కోల రమేష్, సుమిత్, జంగ సంపత్ అనే నలుగురు నకిలీ విత్తనాలను ఎడ్ల బండిపై తరలిస్తూ పట్టుబడ్డారని పట్టుబడిన నకిలీ విత్తనాల విలువ సుమారు 6 లక్షల 75 వేల రూపాయలు ఉంటుంది అని వివరాలు తెలిపారు సిపి. రైతులను మోసగించే ఏ పనిని ఉపేక్షించమని పీడి యాక్టు పెట్టి కటకటాల పాలు చేస్తామని ఈ సందర్భంగా నిందితులను, మోసగాళ్లను హెచ్చరించారు. రైతులను ఫ్రాడ్ చేసే చీటర్లను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించి క్యాష్ రివార్డ్ అందించారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కి అభినందనల వెల్లువ..

- కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లి అభినందనలు తెలిపిన వడ్డేపల్లి



**కూకట్ పల్లి , జూన్ 5 (వార్తాప్రభ):**లోక్ సభ ఫలితాల్లో దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ మల్కాజిగిరి ఎంపీగా ఘన విజయం సాధించిన ఈటల రాజేందర్ ని కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.శామీర్ పేట్ లోని ఈటల రాజేందర్ నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఇతర బిజెపి నాయకులతో కలిసి పార్లమెంటు సభ్యులు రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఆయనని శాలువతో సత్కరించారు.అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో భారీ మెజార్టీ సాధించడం అభినందనీయం అన్నారు.గత రెండు నెలలుగా ఈటల రాజేందర్ విజయానికై శ్రమించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలుచుకుంటే పార్లమెంట్ ఎన్నికలో కూకట్ పల్లి నియోజకవర్గంలో బీజేపీ పోలింగ్ శాతం పెరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన భాస్కర్ రెడ్డి.



**కూకట్ పల్లి, జూన్ 5 (వార్తాప్రభ):**లోక్ సభ ఎన్నికల ఫలితాలలో చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా గణ విజయం సాధించిన కొండ విశ్వ రెడ్డికి బిజెపి పార్టీ వివేకానంద నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. బుధవారం బంజారాహిల్స్ లోని కొండ విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో చాలా ఆనందంగా ఉందన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చెట్ల పంపిణీ



**జగద్గిరిగుట్ట జూన్ 5 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మక్దూం నగర్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ చేతుల మీదుగా చెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కొలుకుల జైహింద్, సీనియర్ నాయకులు హజరత్ అలీ, విట్టల్ ముదిరాజ్, యాదగిరి, మనోజ్, గణేష్, సులేమాన్, విగ్నేష్ ,గోరేమియా, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మహిళా ఓటర్లను నమ్ముకుంటే మునిగిపోతారా?

ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల వేళలో.. మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు వీలుగా.. పోలింగ్ కు రోజుల ముందు 'పసుపు కుంకుమ' పేరుతో నాటి చంద్రబాబు ప్రభుత్వం వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వేయటం తెలిసిందే. పోలింగ్ కు రోజుల ముందు వేసిన డబ్బులు కావటంతో మహిళా ఓటర్లు తమకు ఓట్లు వేస్తారని భారీగా లెక్కలు వేశారు. అదే విషయాన్ని చెప్పుకున్నారు. తమకు గెలుపు ఖాయమని.. మహిళలకు ఇచ్చిన డబ్బులు కచ్చితంగా ఓటు రూపంలో తిరిగి వస్తుందని తెలుగుదేశం పార్టీ భావించింది.కట్ చేస్తే.. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దారుణంగా ఓటమిపాలైంది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి నేత్రత్వంలోని వైసీపీ 151 సీట్లతో సంచలన విజయాన్నిసొంతం చేసుకున్నారు. తన ఐదేళ్ల పాలనలో డీబీటీ పద్దతి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో ప్రతి నెలా.. రెండు నెలలకు ఒకసారి డబ్బులు వారి చేతులకు వెళ్లేలా ప్లాన్ చేయటం.. బటన్ నొక్కే కార్యక్రమంతో లక్షలాది మంది మహిళలకు అన్నలా ఉన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి ఫీలయ్యారు.తాజాగా జరిగిన ఎన్నికల వేళలోనూ.. తమ సంక్షేమ పథకాల ద్వారా మహిళల చేతికి భారీగా డబ్బులు ఇచ్చిన నేపథ్యంలో.. వారు తిరిగి తమకు ఓటు రూపంలోఅధికారాన్ని కట్టబెడతారని భావించటమే కాదు.. ఇదే విషయాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. భారీగా పోలైన ఓట్లు తమకు అనుకూలంగా పడ్డాయని భావించారు. పెరిగిన మహిళా ఓటర్ల శాతం కూడా తమకు పట్టం కట్టేందుకే అన్నట్లుగా ఫీలయ్యారు. కట్ చేస్తే.. ఈసారి ఎన్నికల్లో గత ఎన్నికలకు మించి టీడీపీ కూటమికి ఏకంగా 164 సీట్లు వచ్చాయి.విపక్షానికి చివరకు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా దక్కని పరిస్థితి. ఈ రెండు ఉదంతాల్ని చూస్తే అర్థమయ్యేది ఒక్కటే. మహిళా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి.. వారి బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు వేయటం ద్వారా తమకు ఓట్లు వేస్తారని అనుకోవటానికి మించిన తప్పు పని మరొకటి లేదన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తిస్తే మంచిది. సంక్షేమ పథకాలన్నవి పేద.. అణగారిన వర్గాలు.. ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికి చేయూతను ఇచ్చి.. వారి బతుకును మరింత సౌకర్యంగా ఉండేలా చేయటమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలి. అందుకు భిన్నంగా ఇవాళ నీకిస్తున్నా.. ఎన్నికల వేళ నాకు ఇవ్వాలన్న వ్యాపార ధోరణితో ఎప్పటికైనా ఇబ్బందే.ఇదే విషయాన్ని ప్రతి ఎన్నికల్లోనూ మహిళలు తమ ఓటు ద్వారా స్పష్టం చేస్తున్నారని చెప్పాలి. రాజకీయ పార్టీకి ఓటరుకు మధ్య అనుబంధం భావోద్వేగంతో ఉండాలే తప్పించి.. వినియోగదారుడికి వ్యాపారస్తుడికి మధ్యనున్నట్లుగా ఉంటే.. ఎవరికి వారు వారి లాభాలు.. ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారే తప్పించి.. ఎమోషనల్ గా కనెక్టు కాదన్న లాజిక్ ను అధికారంలో ఉన్న వారు మర్చిపోతున్నారు. మన ఇంటి చివర ఉన్న కిరాణా షాపు అతని దగ్గర వస్తువుల ధరలు ఎక్కువైనప్పటికీ చిన్న చిన్న వస్తువుల్ని ఇంటి దగ్గర ఉన్న షాపు అతను దగ్గరే కొంటాం. చిన్న వాటి కోసం దూరాన ఉండే హోల్ షాపులో తక్కువ ధరకు వస్తున్నా వెళ్లం. కానీ.. ఇంటి అవసరాలు పెద్దగా ఉన్నప్పుడు.. కాస్త కష్టమైనా.. ముఖ పరిచయం లేకున్నా తక్కువ ధరకు వస్తువులు దొరికే హోల్ సేల్ షాపుకు వెళతాం. ఎందుకో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.సంక్షేమ పథకాల కోసం ప్రతి ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. కాస్తంత ఎక్కువ తక్కువ. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమా అని సంక్షేమ పథకాలకు భారీ ఎత్తున నిధుల్ని ఖర్చు చేయటమనే సంస్కృతి ఎక్కువైంది. అలా ఇవ్వకపోతే నేరంగా మారి.. అధికారంలోకి రామన్న భయంలోకి పార్టీలు వెళ్లిపోయాయి. దీంతో అధికారంలో ఎవరున్నా కూడా సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిందే. కానీ.. ఆ పేరుతో ఓట్లు వస్తాయనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఇక..ఒక వర్గాన్ని టార్గెట్ చేసి.. ఆ వర్గానికి మేలు చేస్తే ఆ వర్గంలోని వారంతా గంపగుత్తిగా ఓట్లు వేస్తారనుకోవటం కూడా భ్రమే. ఇప్పటి డిజిటల్ ప్రపంచంలో అలాంటి ఆలోచనలు కాలం చెల్లినవిగా భావించాలి. ఈ విషయం తాజాగా వెల్లడైన ఏపీ ఎన్నికల్ని చూసిన తర్వాత అయినా అర్థమవుతుందని చెప్పాలి. ఇకనైనా.. మహిళా ఓటర్లకు మేలు చేస్తే ఓట్ల వర్షమే అనుకుంటే తప్పులో కాలేసినట్లే. కానీ.. అదే మహిళల జీవితాలు మెరుగుపడేలా నిజాయితీగా కష్టపడితే.. ఓట్లు వర్షం కురుస్తుందన్న వాస్తవాన్ని ఏ రాజకీయ పార్టీ ఎప్పటికి గుర్తిస్తుందో చూడాలి.

## మాజీ ముఖ్యమంత్రి విగ్రహానికి పూలమాలలు!!!



**మచిలీపట్నం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి భారీ మెజారిటీ గెలవటంతో మచిలీపట్నం మండలం అరిసెపల్లి పంచాయతీ చిట్టీపాలెం గ్రామంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు అమ్మిరెడ్డి శివయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు,జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,మచిలీపట్నం శాసన సభ్యులు, మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలేసౌరీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరావు, మాజీ జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జులు తలారి సోమశేఖర్, లంకే శేషగిరిరావు....ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మచిలీపట్నం అసెంబ్లీలో కొల్లు రవీంద్ర కు మచిలీపట్నం పార్లమెంట్లో వల్లభనేని బాలసౌరి కి చరిత్రలో నిలిచిపోయేలా భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజానీకానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర చరిత్రలో ఇంత మెజారిటీ తో గెలిపించండం జగన్ నిరంకుశ పాలనకు చెంపపెట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి సత్యనారాయణ, చండిక పాండురంగరావు, పులి బసవయ్య, ఉపేంద్ర, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన కూటమి శ్రేణుల సంబరాలు





**కలువాయి, జూన్ 05 (వార్తప్రభ)** నెల్లూరు జిల్లా కలువాయి మండలం దాచూరు గ్రామంలో రాష్ట్రంలో భారీ మెజారిటీతో టిడిపిజనసేనంబిజెపి కూటమి గెలవడంతో కూటమి శ్రేణులు ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులు నాయకులు మాట్లాడుతూ ఇటువంటి మెజారిటీ ఏ పార్టీకి ఇంతవరకు రాలేదని ఇన్ని రోజులు ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు భయపడి బతికాడని ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వారు తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాతబస్తీ దూది ఫ్యాక్టరీ సందులో కొత్తపేట ఎస్ ఐ దూకుడు

- ఓ యువకుడిపై తన బైక్ తో ఢీ కొట్టిన వైనం
- నా బైక్ కి బ్రేకులు లేవు అని సమాధానం ఇచ్చిన ఎస్ ఐ కి పరాభవం
- మా కారుకి బ్రేకులు లేవు గుద్దమంటారా అడ్డం తిరిగిన స్థానికులు
- వైసీపీ నాయకులు అనుచరులు గా ప్రవర్తించి చేదు అనుభవాన్ని చవిచూసిన ఎస్ ఐ

**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ ఎస్ ఐ వైసీపీ నాయకుల అనుచరుడుగా ప్రవర్తించి అవమానం పాలయ్యారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం మంగళవారం ఎన్నికల ఫలితాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీయే విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదే క్రమంలో మంగళవారం రాత్రి దూది ఫ్యాక్టరీ సందులో పోతిన ఆదినారాయణ వీధిలో బీజేపీ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు ఇంటి వద్ద బీజేపీ కార్యాలయం వద్ద విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐతే అదే సమయంలో సమాచారం అందుకున్న కొత్తపేట ఎస్ ఐ ఒక్కరు ఆ వేడుకలు అంత ఘనంగా జరుపుకోడాన్ని సహించలేక పోయారు. వైసీపీ నాయకుల అనుచరునిలా ...పూనకం వచ్చిన వానిలా వూగిపోయారు.ఆఘమేఘాల పై అక్కడకు చేరుకున్న ఆయన అంతే వేగంగా ఉత్సవాలు జరుపుతున్న యువకుడ్ని తన బైక్ తో ఢీ కొట్టారు. వేడుకలు ఆపేయాలని ఉగ్రనరసింహాలాగా వూగిపోయారు. అంతే గాకుండా సీనియర్ బీజేపీ నాయకులు పోతిన వెంకటేస్వరరావు ని వయో భేదం పాటించకుండా ఏక వచనంతో సంభోదించి అక్కడ నుండి వెళ్లిపోవాలని హెచ్చరించారు. అప్పటి వరకు సహనంగా ఉన్న యువకులు ఎప్పుడైతే అంతటి సీనియర్ బయకుడ్ని మర్యాద లేకుండా అవమానించారో..వెంటనే తిరగబడ్డారు. అస్సలు తమని బైక్ తో ఎందుకు డి కోట్టాల్సి వచ్చిందని సదరు ఎస్ ఐ ని గట్టిగా నిగ్గుతీశారు. నా బండికి బ్రేకులు లేవని ఆయన ఇచ్చిన సమాధానం వంకరగా ఉండడంతో కుర్రకారు రెచ్చిపోయారు. ఐతే మా కారుకూ బ్రేకులు లేవు గుద్దమంటారా అంటూ అందరూ రవర్సు ఐయ్యారు. ఈ లోగా కొత్తపేట పోలీసు సిబ్బంది సర్ది చెప్పబోతున్నా ఆయన ధోరణి వైసీపీ నాయకులు ముసుగు నుండు బయటకు రాలేనట్టుగానే ఉందని స్థానిక యువకులు ఆరోపణలు నిజం చేసేలా అతని వ్యవహారం ఉండడంతో స్థానికులు కొత్తపేట సి ఐ కి సమాచారం అందించారు. పరిస్థితి చేయి దాటిపోతుందని గ్రహించిన సి ఐ గణేష్ ఎస్ ఐ ని అక్కడ నుండి పక్కకు తప్ప కొనేలా ఆదేశించారు. దాంతో ఎస్ ఐ సంఘటన స్థలాన్నుంచి తపుకోవడంతో పరిస్థితి సర్దుమణిగింది. ఎస్ ఐ తీరుపై బీజేపీ నాయకులు పోలీసు శాఖ ఉన్నతాధికారులు పిర్యాదు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారని తెల్సింది.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాం

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- 4వ డివిజన్ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కేశినేని శివనాథ్





**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇప్పటి వరకు ప్రజల సమస్యల పై పోరాటం చేశాము. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని విజయవాడ పార్లమెంట్ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం న్యూపి అండ్ టి కాలనీలో గల 4వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం నందు కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, తెలుగు మహిళా సంఘం సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటంతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందన్నారు.ఇక తూర్పు నియోజకవర్గంలో చాలా మంది నాయకులు ఎలాంటి పదవులు ఆశించకుండా చంద్రబాబు నాయుడ్ని ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేశారని కొనియాడారు. గత ఐదేళ్లుగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నో బాధలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏ పరిస్థితుల్లో కూడా భయపడకుండా వైసిపి దారుణాలపై పోరాడి..నిలబడి..తెలుగుదేశం పార్టీకి ఇంతటి ఘన విజయం కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించటానికి ముఖ్యకారణం అందరం కలిసి కట్టుగా పనిచేయటమే అన్నారు.ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లపూడి నాగేశ్వరరావు,మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, ఈస్ట్ ఎస్సీసెల్ ప్రెసిడెంట్ దేవరపల్లి ఆంజనేయులు, ఈస్ట్ తెలుగుమహిళా అధ్యక్షురాలు కె.నాగమణిమ్మ, టిడిపి మహిళా నేతలు చలసాని రోజా, దాసరి నాగశ్రీ, చిత్తా నిర్మల, మాధవి, అట్లూరి ధనలక్ష్మీ, సరళ రాజపూరి, మండవ దుర్గాభవానీ, నాయకులు పామర్తి కిషోర్ బాబు, గుమ్మడి రామకృష్ణ, జాస్తి కృష్ణరావు, ఈనాడు కిషోర్ లతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 51 వ,డివిజనులో ఘనంగా ఎన్డీయే కూటమి విజయోత్సవ వేడుకలు

- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాలు చిట్టా విప్పిన పశ్చిమ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుకాశి సరిత



**,విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ సార్వాత్రిక ఎన్నికలలో ఎన్డీయే కూటమి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శుభ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత ఆధ్వర్యంలో 51 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ విజయాన్ని ఉద్దేశించి సుఖాసి సరిత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పతనానికి మహిళల కన్నీళ్లే కారణం అన్నారు కల్తీ



జే బ్రాండ్ మద్యంల వలన భర్త, కన్నబిడ్డ, లను కోల్పోయిన ఎంతోమంది మహిళలు, అలాగే రాజధాని ప్రాంతం లో మహిళా రైతులు, అలాగే నిండు అసెంబ్లీ లో అన్న నందమూరి తారకరామారావు కుమార్తెనారా భువనేశ్వరిపై చేసిన అసత్య ప్రేలాపణలు, సొంత చెల్లెళు ్ళ రొడెక్కి న్యాయ పోరాటం చేయడం ,ఇలా ప్రతి చోటా గడిచిన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని కన్నీరు పెట్టని మహిళ అంటూ సరిత జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాల చిట్టా విప్పారు. ఇక ఈ రాక్షసుడి పాలనకి చరమగీతం పాడాలని ఓటుని ఆయుధంగా మలచుకుని పోటెత్తిన మహిళా మణులు ఓట్లు వేసి ఎన్డీఏ కూటమి ద్వారా రామరాజ్యపాలనకు శంకుస్థాపన చేయడంలో మహిళలే ముఖ్య పాత్ర పోషించారన్నారు . వాళ్లందరికీ సరిత కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అత్యంత భారీ మెజార్టీతో విజయవాడ పార్లమెంటు సభ్యులుగా కేశినేని శివనాథ్ చిన్ని , విజయవాడ పశ్చిమ శాసనసభ్యులుగా గెలిచిన యలమంచిలి సుజనా చౌదరి కి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత మహిళా మణులు నజీమా. లక్కు శాంతి. లంకా బుజ్జి మల్లీశ్వరి షకీలా అపర్ణ జ్యోతి వరలక్ష్మి రామలక్ష్మి మరియమ్మ లక్ష్మి మీరాభి మున్నీసా పార్వతి జరీనా, నిర్మల శాంతి. పాల్గొని పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.



## "అడ్డగూడూరులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం"

**అడ్డగూడూరు :జూన్ 5 (వార్త ప్రభ)** అడ్డగూడూరు మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం వద్ద అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటలున్నారు, ఈ కార్యక్రమంలో ఏపీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఈజీఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్ ఆర్ ఆర్




అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్ 2 మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి సంయుక్త సహకారంతో ఎస్ఆర్ఆర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. మొక్కలు నాటడం పర్యావరణాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కాలుష్యం వ్యాప్తి ఎక్కువైందని దాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, పీడీలు డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ యుగంధర్, డాక్టర్ కె ఆర్ జి శేషు కుమార్, డాక్టర్ నాగార్జున మరియు ఎన్టీఆర్ జిల్లా యువజన శాఖ మేనేజర్స్ పాల్గొన్నారు.

### రాష్ట్ర బీసీ నగరాల సాధికారిక కమిటీ రాష్ట్ర కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో

## ఎన్ఏడి కూటమి అభ్యర్థులు విజయోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట కోమల్ విలాస్ సెంటర్ లో బుధవారం ఎన్డీయే కూటమి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్ మాట్లాడుతూ రావణ రాజ్యం పోయి రామ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు,భారతదేశ వ్యాప్తంగా దీపావళి సంబరాల్లా విజయోత్సవ సంబరాలు జరుగుతున్నాయన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ చాలా నష్టపోయిందని నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా పురోగమిస్తుందన్నారు.కేక్ కటింగ్ చేసి విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అత్యంత మెజారిటీలతో గెలిపించిన ప్రజలకు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోగంటి రామారావు, రాజు సోల్లంకి, బాయన శేఖర్ బాబు,మధు,పోతిన అచ్యుత రావు ,రాంపిళ్ళా శ్రీనివాసరావు, పిళ్ళా శ్రీనివాసరావు, దాడి అప్పారావు,సుకాశి కిరణ్, అడ్డూరి ప్రకాష్, హరి, రాజుబిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం,పైలా సోమినాయుడు,పోతిన బేసి కంటేశ్వరుడు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు..

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం



**గోనెగండ్ల.జూన్ 05.(వార్తాప్రభ ప్రతినిధి) :**ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని హెచ్.మురవణి గ్రామంలో ఆర్డీప్ స్వచ్ఛంద సంస్థ, గ్రామ పంచాయతీ మరియు పొదుపు సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలోని ఇండ్ల దగ్గర మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భంగా శేఖప్ప మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మా గ్రామంలో 100 మొక్కలు నాటే కర్యక్రమం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.మొక్కలు మానవకోటికి ప్రాణదారం.మనం విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్ ను పీల్చుకొని మనకు ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ ను మనకు అందించి ఎంతో మేలు చేస్తాయని అన్నారు.కాబట్టి మొక్కలను మనమందరం కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు.ఆర్డీప్ స్వచ్ఛంద సంస్థ కార్యకర్త కరుణప్ప మాట్లాడుతూ మొక్కలు ప్రతిఒక్కరూ మొక్కలు విధిగా నాటాలి.పెరుగుతున్న జనాభాకు అవసరమైన స్వచ్ఛమైన గాలి అందించాలి అంటే ఎక్కువ మొక్కలు పెంచాల్సిన అవసరం ఉంది.గ్లోబల్ వార్మింగ్ నుంచి బయట పడాలి అంటే మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీప్ స్వచ్ఛంద సంస్థ కార్యకర్త కరుణప్ప,పొదుపు సంఘాల మహిళలు షేకన్ బీ, మహేశ్వరి,గ్రామ ప్రజలు గోవిందు, శేకప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మంజు భార్గవి కూచిపూడి డాన్స్ వర్క్ షాప్



**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో గత పదిహేను రోజులనుండి నిర్వహిస్తున్న కళారత్న ,సంగీతనాటక అకాడమీ అవార్డీ మంజుభార్గవి కూచిపూడి డాన్స్ వర్క్ షాప్ నేటితో ముగిసింది.వర్క్ షాప్ లో పాల్గొన్న కళాకారులూ వారు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు.పాల్గొన్న కళాకారులందరికి మంజుభార్గవి ప్రశంసాపత్రాలను ఇచ్చి ఆశీర్వదించారు.సహాయక శిక్షకులు రమణి సిద్ధి , మృత్యుంజయ శర్మ పాల్గొన్నారు

# ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురునానక్ కాలనీ లోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడ పార్లమెంట్ లో ఎంపి గా ఘనవిజయం సాధించిన సందర్భంగా పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేశినేని శివనాథ్ కూడా ఎమ్మెల్యేగా గెలిచినందుకు తంగిరాల సౌమ్యకి కేశినేని శివనాథ్ అభినందనలు చెప్పారు. ఇక తంగిరాల సౌమ్య తో పాటు ఆ నియోజవర్గ పార్టీ నాయకులు కూడా కేశినేని శివనాథ్ కు శుభాకాంక్షలు చెప్పేందుకు తరలివచ్చారు. నందిగామ నియోజకవర్గంలో తంగిరాల సౌమ్య 27,395 ఓట్ల మెజార్టీతో గెలవటం జరిగిందనే విషయంపై ఎమ్ పి చిన్ని హర్షం వ్యక్తం చేశారు.

# కౌంటింగ్ ప్రక్రియ పూర్తవడానికి నిర్విరామ కృషి-కృష్ణాజిల్లా పోలీసు!!!



**మచిలీపట్నం జూన్ 5:(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు-2024 ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటినుండి నిన్న కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా, ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ, వారిలో అవగాహన పెంపొందిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించబడేలా, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కృషిచేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి, కేంద్ర సాయుధ బలగాలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి. పోలింగ్ ప్రక్రియతో పాటు కౌంటింగ్ ప్రక్రియ పూర్తవడానికి నిర్విరామంగా కృషి చేసి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి హింసాత్మక చర్యలకు, గొడవలకు, అల్లర్లకు తావు లేకుండా ఎప్పటికప్పుడు ఇతర శాఖ అధికారులను సమన్వయ పరుచుకుంటూ, అనుమానితులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తూ విజయవంతంగా ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యేంతవరకు అహర్నిశలు కృషి చేసిన హోంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఒక్కరూ విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించారు, సమయస్ఫూర్తిగా వారికి కేటాయించిన విధులు శక్తి వంచన లేకుండా నిర్వహించడం వల్లే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సజావుగా నిర్వహించగలిగామని అన్నారు.

# మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు!!!



**మచిలీపట్నం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బుధవారం నగరంలో రెండు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు.మైత్రి ఫౌండేషన్ సభ్యులు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత్ ఎలక్ట్రానిక్ విశ్రాంత అడిషనల్ జనరల్ మేనేజర్ డీకే ఆర్కే రవి ప్రసాద్ అన్నారు. మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కే ఎన్ హెచ్ బాయ్స్ హాస్టల్ నందు జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారులు షరీఫ్ , సుజాత తదితరులు కూడా అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అతిధులు, అధికారుల చేతులు మీదుగా మొత్తం 200 మొక్కలు నాటారు..మైత్రీ ఫౌండేషన్ సభ్యులు హాస్టల్ బాలురు కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం పర్యావరణంపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన పలువురు అతిథులు ప్రభుత్వ అధికారులు పర్యావరణ పరిరక్షణకు మైత్రీ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం హైని స్కూల్ ఆవరణలో కూడా మిలిటరీ జవాన్లు తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హైని సంస్థల అధ్యక్షులు లింగం మోజెస్, నోబుల్ సంస్థల ట్రెజరర్ మనిలాల్ మైత్రీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, అధ్యక్షులు వేణు కుమార్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

**కళ్యాణదుర్గం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమేనని రెండింటిని సమానంగా తీసుకోవాల్సిన అవసరం ప్రతి ప్రజాస్వామ్య వాదులపై ఉందని కళ్యాణదుర్గం కాంగ్రెస్ ఇన్ చార్జి రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కళ్యాణదుర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి చెందామని బాధపడకుండా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేలా పోరాడుదామన్నారు.

# ప్రకృతిని రక్షిద్దాం.. భావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం..

■ ప్రకృతి రక్షణకై నడుం బిగిద్దాం.. మట్టి, నీరు, గాలి కలుషితం కాకుండా కాపాడుకుందాం ■ మొక్కలను నాటుదాం.. పర్యావరణానికి రక్షణగా నిలుద్దాం ■ వేస్ట్ నుండి ఎనర్జీ దిశగా పయనం ప్రగతికి ముందడుగు ■ కాలుష్య నివారణలో అందరం భాగస్వాములవుదాం ■ పర్యావరణహిత జీవనశైలి అందరూ అలవర్చుకోవాలి.. ■ ఏపీపీసీబీ మెంబర్ సెక్రటరీ శ్రీ బి. శ్రీధర్

**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రకృతిని రక్షిద్దాం.. భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్య కార్యదర్శి బి. శ్రీధర్ పిలుపునిచ్చారు. విజయవాడలోని ఎన్ ఏ సీ కళ్యాణమండపంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం %-% 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి. శ్రీధర్ మాట్లాడుతూ.. మానవ మనుగడ సజావుగా సాగాలంటే ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. ప్లాస్టిక్, వేస్ట్ మేనేజ్ మెంట్ పై అవగాహన లేకపోతే భావితరాల భవిష్యత్ ను చేజేతులా మనమే నాశనం చేసినవాళ్లమవుతామని హెచ్చరించారు. ప్రధానంగా మట్టి, నీరు, గాలి కలుషితం కాకుండా ఇప్పటి నుండే చర్యలు తీసుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని కోరారు. 1972 నుంచి జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఇది 52వ పర్యావరణ దినోత్సవమని తెలిపారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో పర్యావరణ రక్షణకై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేస్ట్ నుండి ఎనర్జీ దిశగా అడుగులు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా పర్యావరణహిత జీవనశైలిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రతి ఒక్కరూ తమ వంతుగా నిషేధం పాటించాలని, మార్కెట్ కు వెళ్లేటప్పుడు క్లాత్ సంచిని తీసుకువెళ్లాలని సూచించారు. పెద్ద పరిశ్రమల నుండి వెలువడే కార్బన్ డై ఆక్సైడ్ మాత్రమే




కాలుష్యం అనుకుంటున్నామని, ఆహార వృథా సైతం పరోక్షంగా పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోందన్నారు. ఒక వ్యక్తి ఒక పూట తీసుకునే ఆహారం పండించడానికి కనీసం 4 వేల లీటర్ల నీరు అవసరమవుతోందన్న విషయంపై సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. తద్వారా ఆహార, నీటి వృథాను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. భావితరాల భవిష్యత్ మన చేతుల్లోనే ఉందని.. ఎన్విరాన్ మెంట్ పరిరక్షణకు ఇప్పటి నుండే నడుం బిగించాలని బి.శ్రీధర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా భూమిలోని ఖనిజాలను వెలికితీస్తున్నామని ఇది క్షేమకరం కాదన్నారు. వర్షపు నీరు వృథా కాకుండా, భూమి కోతకు గురికాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో మొక్కలను నాటాలని బి.శ్రీధర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అకడమిక్స్ డైరెక్టర్ జే ఎన్ టి యు (కాకినాడ) ప్రొ. కె వి ఎస్ జి మురళీకృష్ణ మాట్లాడుతూ.. మానవుడి ప్రథమ కర్తవ్యం ప్రకృతిని కాపాడటమేనని అన్నారు. మానవుల ప్రవర్తన ప్రకృతి హితంగా ఉండాలని, పుడమి ఇచ్చిన అవకాశాన్ని నాశనం చేసుకోరాదని హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డా. కె. కామేశ్వరరావు మాట్లాడుతూ... సహజ వనరులు




వృథా చేసుకోవడం క్షమించరాని నేరమన్నారు. భూమిపై ఒక సెంటిమీటర్ మట్టి పొర ఏర్పడాలంటే కనీసం వందేళ్లు పడుతుందన్నారు. పర్యావరణంపై ప్రేమను పెంచుకోవాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండే ఒక ఉద్యమంలా ప్రారంభించేలా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేసి మనసా వాచా కర్మణా పాటించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ కళాకారులు ప్రదర్శించిన బుర్రకథ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకుల మనస్సులను రంజింపచేశాయి. అనంతరం క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన కేబీఎన్ కళాశాల, విఎస్పీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎన్. వి. భాస్కర రావు, పరిరక్షణ సంస్థ అధ్యక్షులు ఎ.వి.రత్నం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయ అధికారి జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి.మునిస్వామి నాయుడు, ప్రాంతీయ కార్యాలయ అధికారి పి.శ్రీనివాసరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి కి మహా పట్టాభిషేకం చేసిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు

■ విజయవాడ 49 వ,డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు అందరికీ పట్టాభిషేకం చేసిన రాష్ట్ర ప్రజలకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ 49 వ,డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఉదయం ప్రెజర్ పేట లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుపరిపాలన ఉండాలన్న లక్ష్యంతో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమికి ఓట్లు వేసి ప్రజలు అఖండమైన మెజార్టీతో గెలిపించారని బిజెపి నాయకులు బుల్లా విజయకుమార్ స్పష్టం చేశారు. తాను వైసిపి ఆవిర్భావ దినం నుండి ఆ పార్టీకి ఏంతో విధేయత, నిజాయతీతో కష్టించి పనిచేశానని, కానీ స్థానికంగా ఉన్న నాయకులు తమ స్వార్థపూరిత కుళ్ళు, కుతంత్ర రాజకీయాలు చేసి పార్టీని సర్వ నాశనం చేశారని తనలాంటి పార్టీ ప్రయోజనాల కోసం నిష్కర్షగా ప్రశ్నించే తత్వాన్ని సహించలేక ఎన్నో అవమానకర పరిస్థితులు కల్పించినందున అందుకే తాను దేశం, మన రాష్ట్రం బాగుండాలన్న లక్ష్యంతో బిజెపిలో చేరానని తెలిపారు. కూటమికి ఓట్లు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం లో వెల్లంపల్లి టీం మరియు తన భజనపరులు పార్టీని భ్రష్టు పట్టించారని దానికి తోడు ప్రస్తుత ఎన్నికలలో పోటీలోఉన్న పార్టీ అభ్యర్థి తన మితిమిరిన గెలుపు ఊహలకు ధన దాహనికి క్యాడర్ని పార్టీని భ్రష్టు పట్టించడం కోసమేరుపు తిలా పాపం తలా పిడికెడు అన్న తరహాలో వ్యవహరించారని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని కక్షపూరిత ధోరణిలో పాలన సాగించిన పార్టీలకు, నాయకులకు ఇదే గతి పడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని,సుబిక్ష సుపరిపాలన కావాలని చంద్రబాబుకు పట్టం కట్టారని తెలిపారు.పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ.సుజనా చౌదరి అపూర్వ జోడి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం త్వరిత గతిగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేనా 49 వ డివిజన్ అధ్యక్షులు చినబాబు , బిజెపి 49 వ డివిజన్ అధ్యక్షులు కొమర కిరణ్ , టిడిపి 49 వ డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అందరిదీ

■ కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదని కే బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణ రావు అన్నారు. ఆ కళాశాల ఎన్సీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణానది ఒడ్డున ప్రకాశం బ్యారేజీ సమీపంలోని కొవిడ్ పార్క్ వద్ద అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి నది ఒడ్డున ఉన్న చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ



ప్రపంచ వ్యాపితంగా సాంకేతిక వికాసం నేపధ్యంలో అనేక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఆ క్రమంలో విలాస వస్తువుల నుంచి వచ్చే వివిధ వాయువులు లేదా ఇతర కాలుష్యాల నుంచి పర్యావరణానికి తీవ్రమైన ప్రమాదం వాటిల్లుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడంతో పాటుగా సాధ్యమైనంత వరకూ కాలుష్యాన్ని విడుదల చేసే వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రధానంగా నదీజలాలు కలుషితం కాకుండా అందరూ కృషి చేయాలన్నారు. మంచినీరు కలుషితం కావటం వలన ఇటీవల నగరంలో అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు వాటిపై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్సీసీ ఆఫీసర్ టీ విజయభాస్కర్ నిర్వహించారు.

# దుర్గమ్మ సన్నిధిలో అలరించిన చిన్నారుల సంప్రదాయ నృత్యాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై బుధవారం సాయంత్రం శ్రీ అమ్మవారి కొండపైన ధర్మపదం వేదిక వద్ద మహాదేవ్ కూచుపూడి నాట్య క్షేత్రం, గుంటూరు వారిచే మామిడాల పావని(నృత్య గురువు) శిష్య బృందం చే కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించగా భక్తులను అలరించారు.శ్రీ విఘ్న రాజం భజే ,త్రినేత్రం ,జనుత శబ్దం ,బ్రహ్మాంజలి , రుక్మిణి ప్రవేశం, వినాయక కౌత్వం , భో శంభో , నాట్యహేల ,ఆలోకాయే శ్రీ బాలకృష్ణం , కొలువై ఉన్నదే ,అదిగో అల్లదిగో ,మహిషాసుర మర్దిని నృత్య రూపకాలు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నృత్యాల్లో సోనిక, తన్వీ, జ్యోత్స్నిక, హరిణి, హేమ, వివిక్త, లాస్య, దుర్గా, జయలక్ష్మి..తదితరులు తమ తమ నైపుణ్యం ప్రదర్శించారు.ఈ కార్యక్రమంను అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన పలువురు భక్తులు తిలకించారు. అనంతరం ఆలయ అధికారులు నాట్య గురువు ఎం.పావని కు మరియు శిష్య బృందం నకు అమ్మవారి దర్శనం కల్పించి, అమ్మవారి ప్రసాదములు, చిత్రపటం అందజేసి అభినందించారు.

# ఈనెల 8న కొండపల్లిలో ఉచిత చేప మందు పంపిణీ



**ఇబ్రహీంపట్నం జూన్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):-** జూన్ 8న కొండపల్లి లో ఉచిత చేప మందు పంపిణీ చేయనున్నారు. ఆస్తమా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధి. మనదేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఈ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా ఉంది. మారుతున్న ఆహారపు అలవాట్లు, పారిశ్రామికీకరణ, వాతావరణ కాలుష్యం ఈ వ్యాధికి ప్రధాన కారణాలు. మనదేశంలో ఈ వ్యాధి సుమారు 10 శాతం మంది చిన్నపిల్లల్లో ఉన్నట్టు పలు అధ్యయనాలలో వెల్లడైంది. ఈ వ్యాధి ఏ వయసు వారికైనా, వయసుతో తారతమ్యం లేకుండా వస్తుంది .ఆస్తమా వ్యాధిగ్రస్తుల్లో శ్వాసనాళ్ళాలు బిగుసుకుపోవడం వల్ల శ్వాసక్రియ సరిగా జరగదు. శ్వాస నాళ్ళలలోని కండరాలు బిగుతుగా మారడం, లోపల కఫం పేరుకుపోవడం వల్ల, ఇబ్బంది ఎదురయ్యి ,దగ్గు, ఆయాసం, ఛాతి బిగబట్టడం పీల్లికూతలు రావడం, జరుగుతుంది. ఉబ్బసం దగ్గు శ్వాసకోశ వ్యాధులకు మృగశిరకార్తె ప్రవేశం సందర్భంగా జూన్ 8 వ తేదీ శనివారం ఉదయం 7 గంట నుండి నుండి సాయంత్రం 5 గంటల వరకు వరకు ఉచితంగా చేప మందును పంపిణీ చేయనున్నట్లు దివంగత జనాబ్ హజి హకీమ్ మొహమ్మద్ యూసఫ్ అలి మనుమలు మొహమ్మద్ మసూద్ అలి జిన్నా, మొహమ్మద్ మహమూద్ అలీ లు వొక ప్రకటనలో తెలిపారు. ఈ చేప మందును గత 1920 వ సంవత్సరము నుండి జనాబ్ హజి హకీమ్ మొహమ్మద్ యూసుఫ్ అలీ ప్రతి సంవత్సరం ఉచితంగా ఇచ్చి ఉన్నారు. ఆయన 1996 వ సంవత్సరంలో కాలము చెందడంతో, ఆయన జ్ఞాపకార్థంగా గత 28 సంవత్సరములుగా ప్రతి సంవత్సరం ఉచితంగా చేపమందును వారి మనుమలు మొహమ్మద్ మసూద్ అలీ జిన్నా మరియు మహమ్మద్ మహమూద్ అలీలు చేపమందును ఆస్తమా వ్యాధిగ్రస్తులకు ఇస్తున్నారు. ప్రతి సంవత్సరం కూడా ఉబ్బసమునకు చేపమందును మృగశిర కార్తి రోజున ఉచితముగా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.చేపమందు పుచ్చుకొనువారు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకూ తిసుకొనగలరు. ఈ చేప మందు పంపిణీ తమ వంశస్తుల ద్వారా మొదలయ్యి నేటికీ 103 సంవత్సరాలు అయినదని వారు తెలిపారు. చేప ముందు వేయించుకున్న వారు మూడు సార్లు తగ్గకుండా సంవత్సరమునకు ఒకసారి చొప్పున, మూడు సంవత్సరములు, వేయించుకొనవలెనని తెలిపారు.చేప మందు కు వచ్చే వాళ్ళు ప్రాణం ఉండే కొరమెను పిల్ల,లేక బురదమట్ట చేప పిల్లను చేచ్చుకోవాలని సూచించారు. వనమూలికల తో తయారు చేసిన మందును చేపకు పెట్టీ మింగించటం జరుగుతుంది. చేపతో వేసుకొని వారికి, శాఖ హరులకు మందు అనుపానముతో ఇవ్వడం జరుగుతుంది. చేప మందు వేయించుకున్న వారు జున్నుపాలు వాలగ చేప, బూడిద గుమ్మడికాయ, వంకాయ, గోంగూర నీ దీర్ఘకాలం వాడకూడదని తెలిపారు.

# వన సంరక్షణ అందరి బాధ్యత

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన అటవీ శాఖ అధికారులు

**ఇబ్రహీంపట్నం జూన్ 05 (వార్తా ప్రభ ప్రతినిధి):-**మన చుట్టూ ఉన్న అటవీ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్




రామిరెడ్డి. కొండపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు అటవిశాఖ అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కృత్రిమ యుగంలో వివిధ రకాల కాలుష్యంతో పర్యావరణం పూర్తిగా కలుషితమైందని దానివల్లనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదులవుతున్నాయని అన్నారు. దానికి విరుగుడు కేవలం మొక్కలు నాటడం మాత్రమేనని తెలిపారు. అటవీ సమక్షంలో భాగంగా మొక్కలు నాటుతున్నామని, నాటటమే కాకుండా వాటిని పూర్తిగా సంరక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దుర్గారావు, సత్తిబాబు, ఏబీవో సుధాకర్, కౌన్సిలర్ చుట్టూ కుదురు వాసు, టిడిపి నాయకులు మహమ్మద్ అప్సర్, షేక్ కాజా, ప్రకాష్, జమలయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని రక్షిద్దాం.. భావితరాలకు ఆదర్శంగా నిలుద్దాం

- ప్రకృతి రక్షణకై నడుం బిగిద్దాం..మట్టి, నీరు, గాలి కలుషితం కాకుండా కాపాడుకుందాం
- మొక్కలను నాటుదాం.. పర్యావరణానికి రక్షణగా నిలుద్దాం
- వేస్ట్ నుండి ఎనర్జీ దిశగా పయనం ప్రగతికి ముందడుగు
- కాలుష్య నివారణలో అందరం భాగస్వాములవుదాం
- పర్యావరణహిత జీవనశైలి అందరూ అలవర్చుకోవాలి
- ఏపీపీసీబీ మెంబర్ సెక్రటరీ బి. శ్రీధర్

**విజయవాడ :జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకృతిని రక్షిద్దాం... భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్య కార్యదర్శి బి. శ్రీధర్ పిలుపునిచ్చారు. విజయవాడలోని ఎన్ ఏ సీ కళ్యాణమండపంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం %-% 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి. శ్రీధర్ మాట్లాడుతూ మానవ మనుగడ సజావుగా సాగాలంటే ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. ప్లాస్టిక్, వేస్ట్ మేనేజ్ మెంట్ పై అవగాహన లేకపోతే భావితరాల భవిష్యత్ ను చేజేతులా మనమే నాశనం చేసినవాళ్లమవుతామని




హెచ్చరించారు. ప్రధానంగా మట్టి, నీరు, గాలి కలుషితం కాకుండా ఇప్పటి నుండే చర్యలు తీసుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని కోరారు. 1972 నుంచి జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఇది 52వ పర్యావరణ దినోత్సవమని తెలిపారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో పర్యావరణ రక్షణకై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేస్ట్ నుండి ఎనర్జీ దిశగా అడుగులు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా పర్యావరణహిత జీవనశైలిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ప్రతి ఒక్కరూ తమ వంతుగా నిషేధం పాటించాలని, మార్కెట్ కు వెళ్లేటప్పుడు క్లాత్ సంచిని తీసుకువెళ్లాలని సూచించారు. పెద్ద పరిశ్రమల నుండి వెలువడే కార్బన్ డై ఆక్సైడ్ మాత్రమే కాలుష్యం అనుకుంటున్నామని, ఆహార వృథా సైతం పరోక్షంగా పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోందన్నారు. ఒక వ్యక్తి ఒక పూట తీసుకునే ఆహారం పండించడానికి కనీసం 4 వేల లీటర్ల నీరు అవసరమవుతోందన్న విషయంపై సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. తద్వారా ఆహార, నీటి వృథాను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. భావితరాల భవిష్యత్ మన చేతుల్లోనే ఉందని, ఎన్విరాన్ మెంట్ పరిరక్షణకు ఇప్పటి నుండే నడుం బిగించాలని బి.శ్రీధర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా భూమిలోని ఖనిజాలను వెలికితీస్తున్నామని ఇది క్షేమకరం కాదన్నారు. వర్షపు నీరు వృథా కాకుండా, భూమి కోతకు గురికాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో మొక్కలను నాటాలని బి.శ్రీధర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అకడమిక్స్ డైరెక్టర్ (కాకినాడ) ప్రొ. మురళీకృష్ణ మాట్లాడుతూ మానవుడి ప్రథమ కర్తవ్యం ప్రకృతిని కాపాడటమేనని అన్నారు. మానవుల ప్రవర్తన ప్రకృతి హితంగా ఉండాలని, పుడమి ఇచ్చిన అవకాశాన్ని నాశనం చేసుకోరాదని హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ డా. కె. కామేశ్వరరావు మాట్లాడుతూ సహజ వనరులు వృథా చేసుకోవడం క్షమించరాని నేరమన్నారు. భూమిపై ఒక సెంటిమీటర్ మట్టి పొర ఏర్పడాలంటే కనీసం వందేళ్లు పడుతుందన్నారు. పర్యావరణంపై ప్రేమను పెంచుకోవాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండే ఒక ఉద్యమంలా ప్రారంభించేలా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేసి మనసా వాచా కర్మణా పాటించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ కళాకారులు ప్రదర్శించిన బుర్రకథ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకుల మనస్సులను రంజింపచేశాయి. అనంతరం క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన కేబీఎన్ కళాశాల, విఎస్పీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎన్. వి. భాస్కర రావు, పరిరక్షణ సంస్థ అధ్యక్షులు ఎ.వి.రత్నం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జోనల్ కార్యాలయ అధికారి జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి.మునిస్వామి నాయుడు, ప్రాంతీయ కార్యాలయ అధికారి పి.శ్రీనివాసరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిది



గుండెలోని భారం
దించుకుంటే మంచిది
చెడు అలవాట్లు దూరం
చేసుకుంటే మంచిది
మనసులోని మలినం
శుద్ధి అయితే మంచిది
మంచి వారితో పయనం
సాగిపోతే మంచిది
సజ్జనులతో బంధం
కట్టబడితే మంచిది
సుగుణాల సుగంధం
గుబాళిస్తే మంచిది
చిన్ననాటి స్నేహం
గుర్తుంటే మంచిది
జీవితంలో ద్రోహం
చేయకుంటే మంచిది
అక్కరలో సాయం
చేస్తేనే మంచిది
మితిమీరిన కోపం
అదుపు చేస్తే మంచిది
పొరుగువారితో కయ్యం
లేకపోతే మంచిది
అనుమానం పెనుభూతం
మానుకుంటే మంచిది

**-గద్వాల సోమన్న**
9966414580

# శివయ్యకు మొక్కు తీర్చుకున్న టిడిపి అభిమాని



**సత్యవేడు జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి )**సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో స్థానిక త్రయంబకేశ్వర ఆలయంలో బుధవారం నాడు టిడిపి అభిమాని కడివేటి రమేష్ 101 టెంకాయ కొట్టి ముక్కు తీర్చుకున్నారు. అతను కోరుకున్న విధంగా సత్యవేడు నియోజకవర్గంలో కోనేటి ఆదిమూలం ఎమ్మెల్యేగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలుపొందడంతో స్వామి వారికి ఈ ముక్కు చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సామగ్రి భద్రం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి )**సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తికావడంతో జిల్లా ఎన్నికల అధికారి మార్గనిర్దేశనంతో అధికారులు ఎన్నికల సామగ్రిని భద్రపరిచే కార్యకలాపాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని ప్రత్యేక గోదాములో ఎన్నికల్లో ఉపయోగించిన స్టాట్యుటరీ కవర్స్, ఫారాలు, రిజిస్టర్లు వంటి ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచే కార్యక్రమాన్ని కలెక్టర్ డిల్లీరావు అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయినందున ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల సామగ్రి, ఎన్నికల ఇతర సామగ్రిని సురక్షితంగా భద్రపరచడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్‌లను పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా మార్గదర్శకాల మేరకు గొల్లపూడిలోని ప్రత్యేక గోదాములో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఇతర సామగ్రిని కూడా సురక్షితంగా భద్రపరుస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు.



# పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పిలుపు



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి )**పర్యావరణ పరిరక్షణ భాధ్యతగా ప్రతిఒక్కరూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డిల్లీ రావు పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని కలెక్టరేట్లో గుడ్డ, నారతో చేసిన పర్యావరణహిత సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని అరికట్టాలన్నారు. గుడ్డ. నారతో చేసిన సంచులనే వాడాలన్నారు ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన శైలి అలవర్చుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ భావితరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కలెక్టర్ ఢిల్లీ రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి. శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ పి.శ్రీనివాసరావు ఉన్నారు.

# అవసరమైన పత్రాలు అందిస్తే 20 రోజుల్లోనే పెన్షన్ మంజూరు

- పిఎఫ్ రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ వెల్లడి



**గుంటూరు జూన్ 5 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** నెలవారీ సక్రమ చెల్లింపులతో పాటు తగిన పత్రాలు అందజేస్తే 58 సంవత్సరాలు నిండిన సభ్యులకు కేవలం 20 రోజుల్లోనే పెన్షన్ మంజూరు చేస్తామని ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ చెప్పారు. విశాలాంధ్ర, ఆంధ్రభూమి తదితర దినపత్రికల్లో 40ఏళ్ల పాటు పనిచేసిన సీనియర్ జర్నలిస్టు కొమ్మాలపాటి శరశ్చంద్ర జ్యోతిశ్రీకి బుధవారం తమ కార్యాలయంలో పెన్షన్ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ కమిషనర్ రాజేష్ మాట్లాడుతూ 58ఏళ్ల వయసులోపు కనీసం 12నెలల పాటు సంస్థ యజమాని, సభ్యుని షేరుధనం చెల్లింపులు జరిగి వుంటే పెన్షన్ కు అర్హులవుతారని తెలిపారు. రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఇలా కేటగిరి ఏదైనా కనీసం 20మంది ఉద్యోగులు కలిగిన సంస్థలన్నీ పిఎఫ్ సేవల పరిధిలోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కనీసం 12నెలల చెల్లింపులు జరిగి సర్వీసులో వుంటూ అకాల మరణానికి గురైన సభ్యునికి 7లక్షల రూపాయల బీమా సొమ్ము, అలాగే పిఎఫ్ సభ్యత్వం కలిగి కనీసం రెండు మాసాల పాటు చెల్లింపులు జరిగి వుంటే రెండున్నర లక్షల రూపాయల వరకు బీమా సొమ్ము లభిస్తుందని రీజనల్ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ వెల్లడించారు. అసిస్టెంట్ కమిషనర్ జి.ఆర్.జె.ఆర్. మాధవ శంకర్ మాట్లాడుతూ తమ కార్యాలయ పరిధిలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలు వుండగా, దాదాపుగా 20లక్షల మంది పీఎఫ్ సభ్యత్వం కలిగి వున్నారని తెలిపారు. వీరందరికీ తాము నిరంతరం విశేష సేవలు అందిస్తున్నామన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ ప్రావిడెంట్ ఫండ్ సంస్థ అందిస్తున్న సేవలు, సౌకర్యాల పట్ల కార్మికులను చైతన్యపరచడంలో పాత్రికేయులు ఎల్లవేళలా ముందుంటారని చెప్పారు. విశాలాంధ్ర దినపత్రికలో సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎం. రమేష్ బాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైలవరం ఎంఎల్ఏ వసంతకు శుభాకాంక్షల వెల్లువ

## సందడిగా మారిన ఎంఎల్ఏ కార్యాలయం





**ఇబ్రహీంపట్నం జూన్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):–** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఘనవిజయం సాధించి మైలవరం నియోజకవర్గంలో వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో నూతన చరిత్ర సృష్టించడంతో ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజలతో వసంత కార్యాలయం సందడిగా మారింది. శాలువాలు, పుష్పగుచ్చాలు, కేక్లతో ప్రతి ఒక్కరూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జనసేన,బిజెపి నాయకులు వసంతకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వివిధ శాఖల అధికారులు వసంత కృష్ణ ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

# కుక్కల దాడిలో మృత్యు వాతపడ్డ చిన్నారి



**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ):**నగరంలో అయితే ఇలాంటి సంఘటనలు రోజుకొకటి చూస్తున్నాం.ఇటీవల కాలంలో నగరంలోని చాలా మంది వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన సంఘటనలు చాలానే ఉన్నాయి.తాజాగా, ఇప్పుడు వీధి కుక్కల దాడిలో ఓ ఆరేళ్ల చిన్నారి మృత్యువాత పడ్డాడు.ఈ విషాద ఘటన శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మక్తా మహబూబ్ పేట్‌లో చోటుచేసుకుంది. భిక్షాటన చేస్తూ మక్తా మహబూబ్ పేట్‌లో ఉంటున్న కుటుంబానికి చెందిన సాత్విక్ (6) ఏళ్ల బాలుడు ఆడుకుంటూ గత రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి కనబడకుండా పోయాడు. బాలుడి కుటుంబ సభ్యులు రాత్రి చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించిన ఆచూకీ లభించలేదు.బుధవారం ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుడి మృతదేహం లభ్యం అయింది. స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు బాలుడి ఒంటిపై కుక్కలు దాడి చేసిన కాట్లను గుర్తించారు.పక్కనే డంపింగ్ యార్డ్ కావడంతో అక్కడ అధికంగా కుక్కలు ఉన్నాయని, వీధి కుక్కలు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని, సాత్విక్‌ను కూడా కుక్కలు దాడి చేసి చంపి ఉంటాయని తెలిపారు.ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ ఓడిపోయి నందుకు టీవీ చూస్తూ మాల మల్లయ్య హఠాత్ మరణము

## 5000 రూపాయలు ఆర్థిక సాయం అందచేసిన వైసీపీ నాయకులు



**నందవరం జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో కనకవీ డు గ్రామంలో వై,యస్ జగన్మోహన్ రెడ్డి ఓడిపోయిన సందర్భంగా హఠాత్తుగా టీవీ చూసుకుంటూ వైయస్సార్ నాయకులు మాల మల్లయ్య సన్నాఫ్ చెన్నయ్య ( 62 ) మరణించారు వీరికి ఇద్దరూ కుమారులు, ఇద్దరు కూతుర్లు. తమ తండ్రి జగన్ ఓటమి తట్టుకోలేక మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఆయన మరణం పార్టీకి తీరని లోటు వైయస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఆర్ లక్ష్మీకాంతరెడ్డి నాయకులు పెద్ద ఈరన్న, సారాయి ఈరన్న చంద్రబాబు నాయుడు, జగన్నాథ్ గ్రామ సర్పంచ్ వెంకట రాముడు ఈరన్న మాజీ సర్పంచ్ స్వామి దాసు మాజీ ఎంపిటిసి తిక్కన్న ఆనందు బడెప్ప నాగరాజు డీలర్ తిమ్మప్ప గోవిందు కోట్ల ఎల్లప్ప తదితరులు నివాళు లర్పించారు

# హ్యాట్రిక్ కొట్టిన నందమూరి బాలకృష్ణ ని అభినందించిన డూండి రాకేష్



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హిందూపురం నియోజకవర్గంలో మూడోసారి తన సత్తా చాటి గెలిచి హ్యాట్రిక్ కొట్టిన మన నటసింహం నందమూరి బాలకృష్ణ ని బుధవారం విజయవాడ లో కలిసిన రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. నందమూరి వంశం స్థాపించిన తెలుగుదేశం పార్టీని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తనయుడు గా బాలకృష్ణ ఇలా ఘన విజయం సాధించి రాష్ట్రంలో ఇక సైకో పాలన పోయి సైకిల్ విజయ యాత్రలో భాగస్వామి ఐనందుకుడూండి రాకేష్ ఆయన్ని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యేగా కాలువ విజయం సాధించడంతో సంబరాలు

**రాయదుర్గంపశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాయదుర్గం ఎమ్మెల్యేగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు అత్యధిక విజయం సాధించడంతో టిడిపి శ్రేణులు బుధవారం సంబరాలు నిర్వహించారు. టిడిపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత - డా. బి ఈ వి ఎల్ నాయుడు




**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా.బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డా.నా యుడు మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవ నేపథ్యం అయిన " భూమి పునరుద్ధరణ,ఎడారీకరణ మరియు డ్రాఫ్ట్ రేస్‌లైన్స్ " గురించి వివరించారు.ప్లాస్టిక్ రహిత సమాజం వైపు అడుగులు వేయాలని, పర్యావరణం పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి అని అన్నారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ హిత కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి పౌరుడు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు కోరింగ అభయారణ్యంలో కాకినాడ అటవీ శాఖ వారు ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం- 2024 "పర్యావరణ దినోత్సవం " సదస్సులో పాల్గొన్నారు. విద్యార్థులను జిల్లా అటవీ శాఖ అధికారి భరణి ఐఎఫ్ఎస్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డా. నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి మూర్తి, ఎన్ ఎస్ ఎస్. ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,ఎల్ .దివాకర రావు, అధ్యాపకులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి అభినందనలు తెలిపిన డాక్టర్ కొరడాల నరేష్



**కూకట్‌పల్లి,జూన్ 5 (వార్తాప్రభ) :** లోక్ సభ ఎన్నికల ఫలితాలు చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా గణ విజయం సాధించిన కొండ విశ్వ రెడ్డికి సీనియర్ బిజెపి నాయకులు డాక్టర్ కొరడాల నరేష్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.బుధవారం బంజారాహిల్స్ లోని కొండ విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో చాలా ఆనందంగా ఉందన్నారు రానున్న రోజులలో మరింత ఉన్నత పదవులు పొంది కేంద్ర మంత్రి పదవి చేపట్టాలని అన్నాడు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు దుర్గాప్రసాద్.దీపక్, సి.హెచ్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగింటి ఆడపడుచుల సమక్షంలో టిడిపి సంబరాలు




**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ కార్యవర్గ సమన్వయ కమిటీ సభ్యురాలు నాదెండ్ల నాగమణి సత్యనారాయణ దంపతులు మండల మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి రెండవ వార్డ్ మెంబర్ నాగమణి ఎస్ ఇంద్రాణి తదితరుల ఆధ్వర్యంలో టిడిపి విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేకులు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు మండల టిడిపి కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా వైభవ్ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా నాయకులు ఆకుల రాధాకృష్ణ తుమ్మలపల్లి అనిల్ బీసీ నాయకులు వెంకటనారాయణ, మురుగుల ప్రసాద్ ఇండియన్ గ్యాస్ అధినేత పి శ్రీనివాసరావు కంభంపాటి బద్రీనాథ్ కేజీ స్వామి తదితరులు పాల్గొన్నారు. పుట్రెల గ్రామంలో మండల టిడిపి కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుట్రెల గ్రామంలో 600 ఓట్లు తెలుగుదేశం పార్టీకి మెజార్టీ రావడం గర్వంగా ఉన్నది అన్నారు.

# తిరువూరు ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావుకు ఘనసన్మానం



**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ నూతన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావును ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు పట్టు శాలువా పూలదండలతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు రాయల సుబ్బారావు పాల్గొన్నారు.

# బీవీ జయ నాగేశ్వర రెడ్డి కి శుభాకాంక్షలు



**నందవరం,జూన్ 5 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యేగా బివి జై నాగేశ్వర రెడ్డి గెలిపించడానికి ముందడుగు వేసిన ప్రతి ఒక్కరికి నందవరం మండలం టిడిపి నాయకులు గురు రాజ్ దేశాయ్ శుభాకాంక్షలు తెలిపారు ఇటీవల వెలవలసిన ఎన్నికల ఫలితాలను కూటమి అఖండ విజయానికి ప్రజలు సాధించుకున్నారు.

# ఇది ప్రజల గెలుపు.. ఎంపీ హరీష్ మాధుర్



**అమలాపురం,జూన్ 5 (వార్తాప్రభ) :** అభివృద్ధి జరగాలన్నా.. సంక్షేమం అందాలన్నా ... ఎన్డీఏ కూటమి ద్వారానే సాధ్యమని ప్రజలు నమ్మి తమను గెలిపించారని, ఇది ప్రజల గెలుపు... అని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి పేర్కొన్నారు. స్థానిక మెట్ల రమణబాబు నివాసంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలు వైసిపి పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలందరికీ సంక్షేమం అందలేదని, ఒక చేత్తో పెట్టడం.. మ-రో చేత్తో లాక్కోవడం జరిగిందన్నారు. అలాగే ఏ విధంగా టాక్సులు పెంచారోనని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోని ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని, ఎక్కడా ప్రజల పక్షాన పనిచేయలేదన్నారు. గడచిన అయిదు సంవత్సరాలలో వైసిపి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రజల పక్షాన వైసిపి నిలబడి సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను ఎన్నికల క్యాంపెయిన్‌లో జిల్లాలో ప్రతీ గ్రామంలోని ప్రజలవద్దకు వెళ్ళిన తరుణంలో 2014లో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధే తప్ప.. 2019 ఎన్నికల నాటి నుండి గ్రామాలలో వైసిపి అభివృద్ధి ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. ఎన్డీఏ కూటమి 165 స్థానాలు, ఎంపి 21 స్థానాలలో విజయం సాధించిందన్నారు. అలాగే తన పుట్టిన రోజున చంద్రబాబునాయుడు తన ఎంపిగా ప్రకటించారని,జిల్లాలో ఏడు అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి తీసుకువస్తానని చెప్పానన్నారు. అనంతరం మెట్ల రమణబాబు మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నించేవారిపై అక్రమంగా కేసులు పెట్టడం, దాడులు చేయడం వంటి వాటిని ప్రజలందరూ గమనించారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిక్కాల గణేష్, తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా స్వామి,బొర్రా చిట్టిబాబు, ఆశెట్టి అదిబాబు,నల్లా స్వామి, దున్నాల దుర్గ, ,బొర్రా ఈశ్వరరావు, మాకిరెడ్డి పూర్ణిమ్మ,జనసేన నాయకులు యాళ్ల సతీష్,నల్లా శ్రీధర్, ఏడిద శ్రీను,వలవల శివరావు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఆదిత్య విద్యార్థులకు ర్యాంకులు



**కాకినాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** నీట్ 2024 ఫలితాలలో 715/120 మార్కులతో వి. సృజన్ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 115వ ర్యాంకును సాధించి ఆదిత్య విద్యా పటిమను జాతీయస్థాయిలో ఇనుమడింప చేసారు.ఎన్ టి ఏ వారు ప్రకటించిన నీట్ -2024 ఫలితాలలో 710/720 మార్కులతో చి.ఎన్. హెచ్. డి. శ్రావణ సత్య రవి కిరణ్ 411వ ర్యాంకు, 705/120 మార్కులతో చి.ఎమ్. విశ్వంత్ 104వ ర్యాంకు మరియు చి.ఎమ్.నైమిత రాణి 382వ ర్యాంకులను సాధించారని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి తెలిపారు. ఆలిండియా నీట్ 2024 ఫలితాలలో 700 పైన 4 గురు, 650 పైన 19 మంది, 600 పైన 36 మంది, 550 పైన 72 మంది విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి, ఒకే క్యాంపస్ నుండి 100 మెడికల్ సీట్లతో ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో 'ఆదిత్య' అగ్రగామియని ఋజువు చేసుకొందని, ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి తగినన్ని టెస్టులతో ప్రాక్టీస్ చేయించామని తెలిపారు.ఈ సందర్భంగా విజేతలను ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కు అడ్మిషన్లు ఆదిత్య గంగరాజు నగర్,మారికవలస, విశాఖపట్నంలో ప్రారంభించారని తెలిపారు, ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, ప్రిన్సిపాల్స్ జె. మొయిన, పి. సత్యనారాయణ రెడ్డి, కోఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి. రాఘవరెడ్డి, ఎస్. పి. గంగిరెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. ఫణీంద్ర,ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

# టీడీపీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిందన్న చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

కాదు సేవకులం అనే విషయాన్ని గుర్తుంచుకుని పనిచేస్తాం. మేం సూపర్ సిక్స్, ప్రజాగళం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చాం. ఇవన్నీ ప్రజల్లోకి బాగా వెళ్లాయి. ప్రజల్లో ఒక ఆశావహదృక్పథం ఏర్పడింది. వీటన్నింటి ఫలితాలే నిన్న కూటమి విజయాల రూపంలో వచ్చాయి. ఈ ఐదేళ్లలో రాష్ట్రం ఒక 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఎంత డ్యామేజి జరిగిందో చెప్పలేం, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. అప్పులైతే ఇంకా లోతుకు పోతే తప్ప ఎంత చేశారో తెలియదు. పాలకుడు అంటే ఎలా ఉండకూడదో, ఎలాంటి వ్యక్తులకు రాజకీయ అర్హత లేదో అలాంటి వ్యక్తి జగన్. జగన్ చరిత్ర ఒక కేస్ స్టడీ వంటిది. రాష్ట్ర చరిత్రను చూస్తే పాలకులు అంటే ఇలా ఉండాలి అనేలా అనేకమంది నాయకులు పనిచేశారు. పాలకుడు అంటే ఎలా ఉండకూడదో చెప్పేలా ప్రపంచానికి ఒక కేస్ స్టడీ ఇచ్చే పరిస్థితికి వచ్చాడు. గతంలో ఎన్నికల్లో చాలామంది ఓడిపోయారు కానీ... ఇక నువ్వు వద్దే వద్దు అని ఓటేయడం ఎప్పుడూ జరగలేదు. కానీ ఈసారి ఎన్నికల్లో జరిగింది అదే" అంటూ చంద్రబాబు వివరించారు. ఇక ఎన్డీయే సమావేశం కోసం ఢిల్లీ వెళుతున్నానని, రాష్ట్రానికి వచ్చిన తర్వాత మళ్లీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి అనేక విషయాలు మాట్లాడతానని చంద్రబాబు చెప్పారు.

# నూతన ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలిపిన శ్రీ వేణుగోపాల్ దేవస్థానం చైర్మన్



**గిద్దలూరు,జూన్ 5 (వార్తాప్రభ) :** గిద్దలూరు నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన టువంటి ముత్తుముల అశోక్ రెడ్డి ని గిద్దలూరు టౌన్ లోని శ్రీ వేణుగోపాల దేవస్థానం అధ్యక్షులు ఒబిలిబోయిన. వెంకటయ్య మరియు కమిటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చల్లా రమేష్ ,ట్రెజరర్ మొరస బాల గురయ్య, ఉపాధ్యక్షులు జంగాల బాలయ్య, వార్డ్ కౌన్సిలర్ బోధనబోయిన చంద్రశేఖర్ యాదవ్, డాక్టర్ మొర్రి. పిచ్చయ్య యాదవ్, గంగుల పోత్రాజు , నంద్యాల పీరయ్య , కడియం శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగినది

## ఏపీలో ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు.. అమరావతి సచివాలయంలో పోలీసుల సోదాలు..

**విజయవాడ, జూన్ 5 (వార్తాప్రభ) :** ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటి రోజే ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు ఏపీలో సంచలనంగా మారాయి. అందులో నిజమెంత అన్నది పక్కన పెడితే.. సచివాలయం ఐటీ విభాగంలో పోలీసులు తనిఖీలు చేయడం.. అదే సమయంలో మంత్రుల పేషీల్లోని రికార్డులు, ఫైళ్లను జాగ్రత్త పరచాలన్న కీలక ఆదేశాలు ఆసక్తికరంగా మారాయి. ఇంతకీ అమరావతిలో ఏం జరగబోతోంది ? ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణలో హీట్ పుట్టిస్తోంది. సుమోటోగా స్వీకరించిన హైకోర్ట్ విచారణ చేపట్టాలని కూడా నిర్ణయించింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బాంబు పేల్చారు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్. ప్రముఖ నాయకుల ఫోన్స్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మాజీమంత్రి డొక్కా ఆరోపణలు చేసిన కొద్దిసేపటికే.. అమరావతి సచివాలయంలోని ఐటీ విభాగంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఉద్యోగుల కంప్యూటర్‌లు, ల్యాప్‌టాప్‌లతో పాటు ఇతర వస్తు సామాగ్రిని పరిశీలించారు. పలువురి నుంచి పెన్ డ్రైవ్‌లు, డేటా హార్డ్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. సర్వర్‌లలో డేటా తొలగించే ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణల క్రమంలో ఈ తనిఖీలు జరగడం హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను మరచిపోయిన విద్యాశాఖ



**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** విస్సన్నపేట మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ( జూన్ 5) ను విద్యాశాఖ మరిచిపోయిందని చెప్పాలి.రాష్ట్రంలో పలు ప్రాంతాలలో మొక్కలు నాటటం పర్యావరణం గురించి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక మండలంలో ఎలాంటి స్పందన లేకపోవడం కొసమె రుపుగా చెప్పుకోవచ్చు.

# బరువు తగ్గేందుకు మెడిసిన్స్ వాడుతున్నారా.. ఈ సమస్య వస్తుంది జాగ్రత్త..




బరువు తగ్గాలని ప్రయత్నించే వారు చాలా రకాలు ట్రై చేసి చివరికీ ఎలా అయినా బరువు తగ్గాలనుకుని మెడిసిన్ వాడతారు. దీని వల్ల ఆరోగ్యానికి చాలా సమస్యలొస్తాయి. అవేంటో తెలుసుకోండి.బరువు పెరగడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలొస్తాయి. సరైన లైఫ్‌స్టైల్ లేకుండా, ఆరోగ్య సంబంధిత కారణాల వల్ల ఈ సమస్య వస్తుంది. అదే విధంగా, ఈ సమస్య కారణంగా చాలా ఆరోగ్య సమస్యలొస్తాయి. అందులో మధుమేహం, రక్తపోటు, హై కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. దీంతో కొంతమంది ఎలాగైనా బరువుని తగ్గించుకోవాలని వివిధ రకాల సప్లిమెంట్స్ తీసుకుంటారు. కానీ, దీని వల్ల సమస్య గురించి తెలుసుకోండి.

**గ్యాస్ట్రోపరేసిస్..** దీనినే కడుపుకి వచ్చే పక్షవాతం అంటారు. ఇది కడుపు కండరాలు, అంతర్గత అవయవాలను దెబ్బతీస్తాయి. పొత్తికడుపు స్ట్రోక్ పేగు కండరాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. దీని వల్ల కండరాలు బలహీనపడి పనిచేయడం కష్టమవుతుంది. జీర్ణక్రియ కష్టమవుతుంది. ఇది ఉబ్బరం, వాంతులు, వికారం, అజీర్ణం వంటి సమస్యల్ని కలిగిస్తుంది.

**ఇతర కారణాలు..** సర్జరీలు : కడుపుకి ఏదైనా కొన్ని శస్త్రచికిత్సలు కడుపు పక్షవాత ప్రమాదాన్ని కలిగిస్తుంది. దీని కారణంగా కడుపు గోడ దెబ్బతింటుంది. ఒత్తిడి : ఒత్తిడి, మానసిక ఆందోళన వంటి పరిస్థితులు కడుపు సున్నితత్వాన్ని తగ్గిస్తాయి. కడుపు కండరాల్లో ఇన్ఫెక్షన్, కడుపు పక్షవాతానికి దారితీస్తుంది. పొత్తికడుపు గాయాలు : కడుపుకి తీవ్ర గాయం కడుపు పక్షవాతం కలిగిస్తుంది. ఫలితంగా కడుపు కండరాలు దెబ్బతింటాయి. షుగర్ : షుగర్ ఉన్నవారు కడుపులో పుండ్లు ఏర్పడతాయి. అధిక రక్త చక్కెర, నొప్పి కండరాల బలహీనత, సాధారణ ప్రేగు కదలికల్ని ప్రభావితం చేస్తుంది. స్ట్రోక్ : కడుపు కండరాలను నియంత్రించే న్యూరాన్స్ దెబ్బతింటాయి. ఇది కడుపు పక్షవాతానికి దారితీస్తుంది.

**లక్షణాలు..** జీర్ణక్రియ తగ్గడం పొత్తికడుపు వాపు ఆకలి లేకపోవడం ఉబ్బరం కడుపు నొప్పి వాంతులు వికారం

**సమస్యని తగ్గించేందుకు..** పుష్కలంగా నీరు తాగాలి. రోజుకి కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగాలి. రెగ్యులర్‌గా వర్కౌట్ చేయాలి. యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయాలి. హెల్దీ డైట్ పాలో అవ్వాలి. ముఖ్యంగా ప్రోటీన్ రిచ్ డైట్ తీసుకోవచ్చు. దీనిని తగ్గించేందుకు తృణధాన్యాలు, పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, ప్రోటీన్ ఫుడ్ తీసుకోండి. పొగాకు, ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించుకోండి. ఇవన్నీ







# ఇండియా కూటమివల్లే కేంద్రంలో చంద్రబాబు కు చక్రం తిప్పే అవకాశం దక్కింది : బొర్రా కిరణ్



**మైలవరం,జూన్ 5 (వార్తాప్రభ) :** ఎన్డిఏ కూటమి కి ఇండియా కూటమి గట్టిగా పోటీ ఇవ్వటం వల్లే కేంద్ర రాజకీయాలలో నారా చంద్రబాబు నాయుడు కి చక్రం తిప్పే అవకాశం దక్కిందని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. అమెరికా న్యూ జెర్సీ సిటీ నుంచి ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వచ్చిన ఫలితాలలో బీజేపీ అలాగే మోడీ అధికార యంత్రాంగాన్ని, కొన్ని మీడియా చానల్స్ ను తన చెప్పు చేతల లో పెట్టుకుని అబద్ధపు సర్వేలు ప్రకటించి ఓటర్లను తప్పు ద్రోవ పట్టించి తన ఓటు బ్యాంకును మరల్చుకొని ఇండియా (I.N.D.I.A) కూటమి కి అధికారం రాకుండా చేశారని ఆరోపించా రు.ఈ నెల 4వ తేదీ వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఇండియా కూటమి, రాహుల్ గాంధీ నైతికంగా విజయం సాధించారని బొర్రా కిరణ్ వెల్లడించారు. దేశం లో 400 స్థానాలు వస్తాయనుకొన్న మోడీ కి రాహుల్ ఇండియా కూటమి నుంచి గట్టి పోటీ ఎదురవ్వడంతో వారి అంచనాలు తారుమారయ్యాయని కిరణ్ తెలిపారు.ఇండియా కూటమి గట్టి పోటీ ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని కి ప్రయోజనం చేకూరినట్లైందని అన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో అధిక స్థానాలు సాధించినప్పటికీ ఇండియా కూటమి వల్లే చంద్రబాబు కు కేంద్రంలో గుర్తింపు వచ్చిందన్నారు.రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కి గతంలో కంటే ఓటు శాతం పెరిగిందన్నారు.షర్మిల రెడ్డి ఎంపి గా గెలవడంతో పాటు కొన్ని ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తామని ఊహించినా ఫలితాలు అందుకు భిన్నం గా వచ్చాయన్నారు.ఈ ఎన్నికలల్లో ప్రతి ఓటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేసి కాంగ్రెస్ కు రావలిసిన ఓట్లు కూడా ఎన్ డి ఏ మరియు టీడీపీ కూటమికి పడ్డాయని బొర్రా కిరణ్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధాని అయ్యి తన తొలి సంతకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తూ ఫైల్ పై సంతకం పెట్టి , విభజన హామీలను అమలు చేసేవారని స్పష్టం చేశారు.అధికారంలోకి వచ్చే ఈ మోసపూరిత మోడీ హామీలను అమలుచేస్తాడా ?అనే అనుమానం వ్యక్తంచేశారు.మరోవైపు అధికారం చేజిక్కించుకోబోతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ఏపి కి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగే ధైర్యం ఉందా? అని బొర్రా కిరణ్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఎన్ డి ఏ కూటమి కి ఇండియా కూటమి గట్టి పోటీ ఇవ్వగలిగిందని ఇదంతా రాహుల్ గాంధీ కృషి ఫలితమే అని కొనియాడారు.

# రాబోవు 5ఏళ్లలో 25ఏళ్ల అభివృద్ధి చేసి చూపిస్తా.. వెనిగండ్ల రాము

● ప్రజల అభిమానం, టిడిపి శ్రేణుల ఆత్మీయతతో తడిసి ముద్దయిన రాము.. ● 53 వేలకు పైగా మెజారిటీతో గెలిపించిన గుడివాడ ప్రజలకు ధన్యవాదాలు.. ● ప్రజల అభిమానాన్ని మరింత పెంచుకునేలా గుడివాడ అభివృద్ధికి కృషి చేస్తాను.. ● టిడిపి కార్యాలయానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం, కూటమి పార్టీల శ్రేణులు..






**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో రికార్డు మెజారిటీ తో విజయం సాధించిన వెనిగండ్ల రాముకు అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం స్థానిక ఏలూరు రోడ్ లోని టీడీపీ (ప్రజావేదిక) కార్యాలయానికి ప్రజానీకం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు తరలివచ్చారు. జిందాబాద్ వెనిగండ్ల రాము నినాదాలతో కార్యాలయ పరిసరాలు మార్మోగాయి. పుష్పగుచ్చాలు, శాలువాలు, గజమాలలతో ప్రజానీకం రాముకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జ్ఞాపికలతో పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గుడివాడ పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేసారు. ముందుగా శ్రీ కొండాలమ్మ దేవస్థానం మరియు వివిధ దేవస్థానాల అర్చక బృందాలు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో వెనిగండ్ల రాము మాట్లాడుతూ అభిమానిస్తే 20ఏళ్లు నెత్తిన పెట్టుకున్న ప్రజలు.. అసహ్యించుకుంటే ఎలా అసహ్యించుకుని తొక్కేస్తారు నిన్నటిది ఫలితాలతో తెలిసిందని మూర్ఖులకు అర్థమైందన్నారు. ఎన్నికల ఫలితాలు చూసి నేను అమెరికా వెళ్ళిపోతానని అన్న కొడాలి నాని.. కౌంటింగ్ మొదట్లోనే 10.30కు కౌంటింగ్ కేంద్రం నుండి వెళ్ళిపోయాడనీ ఎద్దేవా చేశారు. 6నెలలుగా పర్యటిస్తూ ప్రతి ఇంటి కష్టం తెలుసుకున్నాను.. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నుంచి.. గుడివాడలో జవాబుదారి పాలనను ప్రజలకు అందిస్తాను. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ఏకపక్షంగా ప్రజలు మద్దతు తెలపడంతో నాలో బాధ్యత పెరిగిందన్నారు. ప్రతి ఇంటికి త్రాగు నీరు, రోడ్లు, యువతకు ఉద్యోగాలు కల్పనకు ప్రాధాన్యతను ఇస్తాను మొత్తంగా గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి చేతనైన కృషి చేస్తాను. గుడివాడ ప్రజల అభిమానాన్ని మరింత పెంచుకునేలా నా పాలన ఉంటుందన్నారు. మద్దతుగా నిలిచిన గెలుపుకు కృషీ చేసిన జనసేన శ్రేణులను గుండెల్లో పెట్టుకుంటామనీ స్పష్టం చేశారు. వైసిపి కార్యకర్తలు కూడా గుడివాడలో జరిగే అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చుని పిలుపునిచ్చారు. కండ కావరంతో రెచ్చిపోయిన వ్యక్తులకు లోకేష్ తగిన సమాధానం చెబుతాడనీ.. ఏ కలుగులో దాక్కున్న వారి లెక్కలు తెలుస్తాడనీ హెచ్చరించారు. గుడివాడ ప్రజలు రికార్డు మెజార్టీతో టిడిపిని గెలిపించి భువనేశ్వరమ్మకు నా ద్వారా బహుమతిగా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.



**కొడాలి నానికు 20 ఏళ్ళలో రానీ మెజార్టీ ఒక్క ఎలక్షన్ లో రాముకు వచ్చింది -మాజీ ఎమ్మెల్యే రావి**

గుడివాడను గత 20 సంవత్సరాలుగా పట్టి పీడిస్తున్న కొడాలి నాని అనే శని వదిలిందని, వెనిగండ్ల రాము అనుకున్న దాన్ని మించి భారీ మేజార్టీని సొంతం చేసుకోవడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏలూరు రోడ్డు లోని టీడీపీ (ప్రజావేదిక) కార్యాలయం లో గుడివాడ ఎమ్మెల్యేగా భారీ మేజార్టీ తో గెలిచిన వెనిగండ్ల రామును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆత్మీయ ఆలింగనం చేసుకుని అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ నియోజక వర్గంలో ప్రతి ఓటర్‌కు ధన్యవాదాలు తెలిపారు. గుడివాడలో 20 ఏళ్ళ ఆరాచకానికి తెరపడిందన్నారు. ఎమ్మెల్యేగా ఉంటూ ఒక్క గ్రామానికి లేదు.. కనీసం ఒక ఇంటికైన న్యాయం చేసాడా ? గుడివాడ అంటే నా గడ్డ, అడ్డా అని పిచ్చి కూతలు కుశాడు.. ఇప్పుడు పాతాళానికి వెళ్ళిపోయాడు. అహంకారికి గుడివాడ ప్రజలుసరైన బుద్ధి చెప్పారు.. ఎన్నికల కౌంటింగ్ లో 2రౌండ్ కే పారిపోయే దుస్థితికి దిగజారాడు. మంచి కార్యక్రమాలతో ముందుకు వెళతాం.. ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాముకు శుభాకాంక్షలు చెప్పిన వారిలో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గొర్జి సత్యనారాయణ, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టివిఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ-జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# 'దేవర'కి పోటీగా దిగుతున్న 'వేట్టైయాన్'

● ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న 'దేవర'
● ఆయన జోడీ కట్టిన జాన్వీ కపూర్
● దసరాకి రిలీజ్ అవుతున్న సినిమా
● అదే రోజున రానున్న రజనీ 'వేట్టైయన్'




ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' సినిమా రూపొందుతోంది. మిక్కిలినేని సుధాకర్ – కొసరాజు హరికృష్ణ ఈ సినిమాకి నిర్మాతలుగా ఉన్నారు. ఈ సినిమాతోనే జాన్వీ కపూర్ టాలీవుడ్ కి పరిచయమవుతోంది. ఇక ప్రతి నాయకుడిగా సైఫ్ అలీఖాన్ కనిపించనున్నాడు. 'ఆర్ ఆర్ ఆర్' తరువాత ఎన్టీఆర్ చేస్తున్న సినిమా కావడంతో, ఈ సినిమాపై ఒక రేంజ్ లో అంచనాలు ఉన్నాయి. అనిరుధ్ సంగీతాన్ని సమకూర్చుతున్న ఈ సినిమాను, దసరా పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 10వ తేదీన విడుదల చేయనున్నారు. ఎన్టీఆర్ సోలోగా వస్తున్నాడు కనుక, వసూళ్ల పరంగా ఈ సినిమాకి చాలా హెల్ప్ అవుతుందని అంతా భావించారు. అయితే ఇప్పుడు అదే డేట్ కి రజనీకాంత్ రంగంలోకి దిగుతున్నారు. రజనీకాంత్ హీరోగా జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వేట్టైయాన్' సినిమా రూపొందుతోంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఈ సినిమా భారీ బడ్జెట్ తో నిర్మితమవుతోంది. రజనీకాంత్ బాడీ లాంగ్వేజ్ కి తగిన కంటెంట్ ఇది. అమితాబ్ .. ఫహాద్ ఫాసిల్ .. రానా వంటి బలమైన తారాగణం ఉన్న సినిమా ఇది. ఇక ఈ సినిమాకి కూడా సంగీత దర్శకుడు అనిరుధ్ కావడం విశేషం. తమ సినిమా కూడా అక్టోబర్ 10వ తేదీన వస్తుందని రజనీ క్లారిటీ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# కల్కి' ట్రైలర్ విడుదల తేదీ ఫిక్స్.. ఎప్పుడంటే..!

● జూన్ 10వ తేదీన మూవీ ట్రైలర్ రిలీజ్ ● ఈ మేరకు చిత్రం యూనిట్ అధికారిక ప్రకటన ● ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కల్కి 2898 ఏడీ' ● నాగ్ అశ్విన్ దర్శకత్వం.. వైజయంతి మూవీస్ నిర్మాణం




రెబల్ స్టార్ ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్, యానిమేషన్ సిరీస్, బుజ్జి వెహికల్ ఇలా మూవీపై భారీ అంచనాలను నెలకొల్పాయి. హాలీవుడ్ రేంజ్‌లో ఈ చిత్రం ఉండబోతుందని డార్లింగ్ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక ఈ భారీ బడ్జెట్ మూవీ ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో ట్రైలర్ విడుదల తారీఖును మేకర్స్ తాజాగా ప్రకటించారు. జూన్ 10వ తేదీన మూవీ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్టు అధికారికంగా చిత్రం యూనిట్ ప్రకటించింది. కాగా, ఈ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ముంబైలో జరగనుందని సమాచారం. టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ బ్యానర్‌పై కే. అశ్వినీదత్ నిర్మిస్తున్నారు. సుమారు రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# చీరాలలో మూసివేసిన ఆలయాన్ని తెరిపించిన నటుడు నిఖిల్.. రియల్ హీరో అంటూ ప్రశంసలు

● తమ కుటుంబానికి సేవ చేసే భాగ్యం కల్పించారంటూ గ్రామస్థులకు ధన్యవాదాలు

టాలీవుడ్ నటుడు నిఖిల్ రియల్ హీరో అనిపించుకున్నాడు. ఏళ్లుగా మూసేసిన ఆలయాన్ని తెరిపించిన ఆయన.. దాని నిర్వహణ బాధ్యతలు తీసుకున్నాడు. గొప్ప పనిచేశావంటూ గ్రామస్థులు కొనియాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చీరాలలో కొన్ని సంవత్సరాలుగా ఓ ఆలయం మూసి ఉంది. ఈ ఆలయాన్ని తిరిగి తెరిపించిన నిఖిల్‌పై గ్రామస్థులు ఆదరాభిమానాలు కురిపిస్తున్నారు. ఆలయాన్ని తిరిగి తెరిపించేందుకు వచ్చిన నిఖిల్‌ను పూలపై నడిపించి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను పంచుకున్న నిఖిల్.. మీకు సేవ చేసే భాగ్యాన్ని తన కుటుంబానికి కల్పించారంటూ ఆనందం వ్యక్తంచేశారు. ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల కార్తికేయ-2తో తిరుగులేని విజయాన్ని అందుకున్న నిఖిల్ ప్రస్తుతం స్వయంభు సినిమాలో నటిస్తున్నాడు. నిఖిల్ ఇందులో వారియర్‌గా కనిపించబోతున్నాడు. కాగా, ఇటీవల నిఖిల్ దంపతులు ఓ చిన్నారికి జన్మనిచ్చారు.

# వెనిగండ్ల గెలుపు -గుడివాడ అభివృద్ధికి మలుపు

● బిసి సంఘం గుడివాడ అధ్యక్షుడు దారం నరసింహారావు



**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** కొడాలి నానిపై 53 వేల మెజారిటీ తో గెలిచిన వెనిగండ్ల రామును అభినందిస్తూ, గుడివాడ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి గుడివాడ ప్రజల రుణం తీర్చుకుంటారనీ బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు పేర్కొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, ఎమ్మెల్యే గా వెనిగండ్ల రాము లు ఎన్నికల్లో విజయదుందుభీ సాధించిన నేపథ్యంలో బుధవారం స్థానిక శ్రీనివాస సెంటర్ లో విశ్వబ్రాహ్మణ సంఘం మరియు స్వర్ణకారుల సంఘం ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసీ, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న దారం నరసింహారావు మాట్లాడుతూ ముఖ్యంగా వెనిగండ్ల రాము గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి కంచుమెదు వెంకట దుర్గాచారి, మాజీ అధ్యక్షుడు యలమర్తి కోటేశ్వరరావు, స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి మందరాపు మోహన బ్రహ్మాజీ, జిల్లా విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షుడు గానుగుల రాజా, నాయకులు పిచ్చేశ్వరరావు, జె.ఎస్.ఆర్. నాని, అమరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం



**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ – తృతీయశ్రేణి శాఖా గ్రంథాలయం, రాజేంద్రనగర్ నందు వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా పిల్లలకు పాటల పోటీలు నిర్వహించమైనది. అలాగే డ్యాన్ ప్రోగ్రాం కూడా నిర్వహించటమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ నిర్వాహకురాలు పి. శాంతి మరియు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాం : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

● 4వ డివిజన్ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు
● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ, జూన్ 5 (వార్తాప్రభ) :** ఇప్పటి వరకు ప్రజల సమస్యల పై పోరాటం చేశాము. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని విజయవాడ పార్లమెంట్ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం న్యూపి అండ్ టి కాలనీలో గల 4వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం నందు కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపి కేశినేని శివనాథ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, తెలుగు మహిళా సంఘం సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటంతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఇక తూర్పు నియోజకవర్గంలో చాలా మంది నాయకులు ఎలాంటి పదవులు ఆశించకుండా చంద్రబాబు నాయుడ్ని ముఖ్యమంత్రి చేసేందుకు కృషి చేశారని కొనియాడారు. గత ఐదేళ్లుగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నో బాధలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏ పరిస్థితుల్లో కూడా భయపడకుండా వైసిపి దారుణాలపై పోరాడి, నిలబడి తెలుగుదేశం పార్టీకి ఇంతటి ఘన విజయం కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించటానికి ముఖ్యకారణం అందరం కలిసి కట్టుగా పనిచేయటమే అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లపూడి నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, ఈస్ట్ ఎస్సీసెల్ ప్రెసిడెంట్ దేవరపల్లి ఆంజనేయులు, ఈస్ట్ తెలుగుమహిళా అధ్యక్షురాలు కె.నాగమణిమ్మ, టిడిపి మహిళా నేతలు చలసాని రోజా, దాసరి నాగశ్రీ, చిత్తా నిర్మల, మాధవి, అట్లూరి ధనలక్ష్మీ, సరళ రాజపూరి, మండవ దుర్గాభవానీ, నాయకులు పామర్తి కిషోర్ బాబు, గుమ్మడి రామకృష్ణ, జాస్తి కృష్ణరావు, ఈనాడు కిషోర్ లతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ రాష్ట్ర ఛాంపియన్లుగా ఎన్.టి.ఆర్. స్టేడియం పవర్ లిఫ్టర్స్



**గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** ఇటీవల గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలు" జరిగినవి. ఈ పోటీలలో స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియం జిమ్కు చెందిన వెయిట్ లిఫ్టర్స్ పాల్గొని విజయం సాధించటమే కాకుండా పి. జాన్ బాబు" స్ట్రాంగ్ మెన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిలిచాడు. వివరాల ప్రకారం వెయిట్ లిఫ్టింగ్ నందు 1) " పి. జాన్ బాబు 66 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 525 కేజీల బరువునెత్తి "బంగారు పతకం" సాధించినాడు. 2) " కె. జీవన్ కుమార్ "బంగారు పతకం" 74 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 345 కేజీల బరువునెత్తి సాధించినాడు. 3) " నక్కా వీర నాగ అను 47 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 165 కేజీల బరువునెత్తి "కాంస్య పతకం" సాధించినది. 4) " పి. స్వాతి శ్రీ " 85 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 200 కేజీల బరువునెత్తి "వెండి పతకం" సాధించినది. ఈ క్రమంలో ఎన్.టి.ఆర్. స్టేడియం జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వర రావు మరియు వెయిట్ లిఫ్టింగ్ అసిస్టెంట్ కోచ్ జంపా ఉషాకుమారి శిక్షణలో ఈ క్రీడాకారులు విజయాన్ని సాధించినారు. ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వారు మరియు మేనేజరు యమ్. సత్యనారాయణ లు విజయం సాధించిన క్రీడాకారులను అభినందించినారు.




మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్లో ఉమ్మడి అభ్యర్థి వెనిగండ్ల రాము మరియు మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి లు భారీ మెజారిటీ తో విజయం సాధించిన సందర్భంగా గుడివాడ జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన నాయకులు మరియు వీర మహిళల ఆధ్వర్యంలో బూరగడ్డ శ్రీకాంత్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, శాయన రాజేష్, కోసూరి అంజి, పెద్ది కిషోర్ మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

–గుడివాడ,జూన్ 5 (వార్తాప్రభ) :


# విలేకరులుకావలెను

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి ఉన్న "వార్తా ప్రభ" తెలుగు దిన పత్రిక కు జర్నలిజంపై ఆసక్తి, ప్రజా సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై అవగాహన ఉన్న వారు అసెంబ్లీ వారీగా విలేకరులుగా పని చేయుటకు కావలెను. జర్నలిజం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఆసక్తిగలవారు బయోడేటా తో ఈ కింది నెంబర్ లో సంప్రదించగలరు.

సెల్ : 9347993188


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188